  


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 16 సెప్టెంబర్ 2025 పేజీలు 14


# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

- నాగిల్ల ఎస్సీ కాలనీలో రూ.10లక్షలతో నిర్మించే అండర్‌డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- విద్యార్థుల టాయిలెట్లను ప్రారంభించి విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి
- గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట: ఎమ్మెల్యే



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికి ప్రజలంతా బాసటగా నిలువాలని ఆయన కోరారు. మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలోని ఎస్సి కాలనీలో 10లక్షల రూపాయలతో నిర్మించే అంతర్గత మురుగుకాల్వ నిర్మాణ పనులకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పాలకూర్ల అండాలునారాయణగౌడ్, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, పల్లేటి జంగయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల అధికారులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థుల కొరకు నిర్మించిన మరుగుదొడ్లు, మూత్రశాలలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిలో ఎమ్మెల్యే కసిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్య సాధనకు పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినయ్‌సాగర్, ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న, సి.ఐ వేణుగోపాల్, మిషన్‌భగీరథ ఏఈఈ గాలి శ్రీనివాస్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కాట్ల యాదయ్యగౌడ్, బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్‌లు కొప్పుల జగన్‌గౌడ్,బొజ్జ జక్పాల్‌రెడ్డి, బాలమోని వెంకటయ్యగౌడ్, మార్కెట్‌కమిటి డైరెక్టర్లు ఉడుతల యాదయ్యగౌడ్, పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు ఉడుతల నందీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) నిర్వహణకు

# అధికారులు సన్నద్ధంగా ఉండాలి...

- 2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఈఓ







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):** స్పెషల్ ఇన్సెంటివ్‌రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మిగతా 3లో

తెల్లవారు నుండి నిలబడితే

# అదే ఒక్క సంచి యూరియా బస్తా...

- ఎరువుల సమస్య తీరే దెప్పుడో ... పంటలు పండే దెప్పుడో
- అప్పులు తీరేదెప్పుడో...
- ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్న రైతన్నలు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15): వాన కాలం పూర్తి కావస్తున్న ఎరువుల సమస్య తీరడం లేదు. ఎరువుల కోసం రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సహకార సంఘాలకు యేరియ ఎరువులు వచ్చాయంటే రైతులు రాత్రి, పగలు లెక్క చేయకుండా బారులు తీరుతున్నారు.పంటలు సాగు చేసిన రైతులు యూరియ కోరతతో కలత చెందుతున్నారు.పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాతీలల్లో రైతులు సుమారు 20వేల ఎకరాలకు పైగ వివిధ రకాల పంటలు సాగుచేశారు. సోమవారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంకు సుమారు 450 బస్తాల యూరియ రావడంతో మిగతా 3లో

మౌళిక సదుపాయాల కల్పనలో

# ప్రభుత్వం విఫలం

★ హర్షగూడలో ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్ న్యూస్ (సెప్టెంబరు 15) : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పించడంలో పూర్తిగా విఫలమైయ్యారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మిగతా 2లో

# మాటల్లో కాదు... ప్రజా సేవలో పోటీ పడండి..!

- లిమ్స్ ఆసుపత్రి సహకారంతో నాలుగు అంబులెన్స్‌లు
- విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 15): రాజకీయ నాయకులు మాటల్లో పోట పడటం మాని ప్రజా సేవలో పోటీ పడాలని అప్పుడే సమాజంలో వారికి తగిన గుర్తింపు ఉంటుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మిగతా 2లో



# పేదలకు సేవ చేసే తపన కలెక్టర్ మను చౌదరిలో ఉంది...

నిరుపేదలకు అండగా నిలుస్తున్న కలెక్టర్‌ని ప్రశంసించిన ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):"ఉన్నత పదవుల్లో అధికారులు చాలామంది వస్తారు, వెళ్తారు. కానీ పేద ప్రజలకు సేవ చేయాలనే తపన కలిగిన వారు మాత్రమే నిరుపేదల జీవనంలో వెలుగులు నింపగలరు. అలాంటి వారిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఒకరు" అని ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ అభిప్రాయపడ్డారు. మిగతా 3లో

# రోగులతో ఆస్పత్రి కిటకిట

- ఆరుట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 100 నుండి 200 వరకు పెరిగిన ఓపీ
- జలుబు, దగ్గు, జ్వరాలతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్న ప్రజలు




మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15): జలుబు, దగ్గు, జ్వర పీడితులతో ఆరుట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కిటకిట లాడుతుంది. గత 10 రోజులుగా పీహెచ్‌సీకి రోగుల సంఖ్య పెరిగింది. గతంలో సాధారణంగా ప్రతి రోజు పీహెచ్‌సీకి 80 నుండి 100 వరకు రోగులు వైద్యం కోసం వచ్చేవారు. ప్రస్తుతం రోగుల సంఖ్య 200 వరకు పెరిగింది. జనం ఎక్కువగా జలుబు, దగ్గు జ్వరంతో ఇబ్బంది పడుతూ వైద్యం కోసం వస్తున్నారు. డాక్టర్ దీప్తి ప్రియాంకతో పాటు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ.. రోగులకు వైద్యం అందిస్తున్నారు. ఆసుపత్రిలో కనీస వసతులు కొరవడినప్పటికి వైద్య సేవల విషయంలో ఇబ్బంది పడకుండా వైద్యం చేస్తున్నారు.



## పరిశుభ్రత పాటించాలి..

ప్రజలు తప్పనిసరిగా పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఇళ్లతో పాటు ఆవరణలో నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలి. బయటి ఆహారం తీసుకోవద్దు. మంగళ, శుక్రవారాలు డ్రై డేగా పాటించాలి. వేడి ఆహారం తినాలి.

– డాక్టర్ దీప్తి ప్రియాంక, ఆరుట్ల పీహెచ్‌సీ, వైద్యురాలు

# మాటల్లో కాదు... ప్రజా సేవలో పోటీ పడండి..!



***మొదటిపేజీ తరువాయి...*** షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలను అత్యవసర సమయంలో ఆసుపత్రులకు తరలించేందుకు లిమ్స్ ఆసుపత్రి వారు ఉచితంగా అంబులెన్స్ సేవలను అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే దాతల, స్నేహితుల సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం చేపడుతున్నామని గుర్తు చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న పిహెచ్‌సి లలో ఓపిల సంఖ్య అధికంగా ఉంటుందన్నారు. నెల వారిగా వాటిని పరిశీలిస్తే బూర్గుల 2 వేలు, చించోడ్ 3 వేలు, కేశంపేట 2500, కొందుర్గు 2 వేలు, కొత్తూరు 2 వేలు, నందిగామ 2500, షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో 13 వేల ఔట్‌పేషెంట్ కేసులు వస్తున్నాయన్నారు. 108 అంబులెన్స్‌ల సిబ్బందితో రివ్యూ పెట్టినపుడు వారి సమస్యలు కొన్ని తన దృష్టికి వచ్చాయన్నారు. గతంలో కేవలం రెండు అంబులెన్స్‌లు నియోజకవర్గంలో ఉండేవని ఆరు నెలల ముందు అదనంగా మరో రెండు అంబులెన్స్ సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఔట్ పేషెంట్లు పెరిగిన కారణంగా కొన్ని అనివార్య పరిస్థితుల్లో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తదితర ప్రాంతాలకు రోగులను తరలించాల్సిన సమయంలో అంబులెన్స్ సౌకర్యాలు లేక కొంత ఇబ్బందులు ఎదుర్కునేవారని అన్నారు. చిన్న పిలుపు మేరకు లిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ రామరాజు పెద్ద మనసుతో సుమారు రూ. 60 లక్షల స్వంత ఖర్చులతో ఉచితంగా రోగులను తరలించేందుకు షాద్‌నగర్ నియోజకవర్గంలో 4 అంబులెన్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా లిమ్స్ ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు మసులుకున్నప్పుడు నవ సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. సమాజంలో ఉన్న పేదవారికి ఉచితంగా సరైన సమయంలో సరైన చికిత్స అందించాలనే ధ్యేయంతో లిమ్స్ ఆసుపత్రి నిర్వాహకులు మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. రాజకీయ నాయకులు చాలామంది ఎన్నో విషయాలలో పోటీతత్వం ప్రదర్శిస్తూ తమ ఉనికిని కాపాడుకోవాలని చూస్తుంటారు అలాంటి వారు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పోటీపడాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌అలీఖాన్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ విష్ణువర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, నాయకులు రఘునాయక్, రాజు, చంద్రశేఖర్, బస్వం అప్ప, సయ్యద్ ఖదీర్, ముబారక్, గంగనమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

**మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య**




శంకర్పల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15) కురుమ సంఘాల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అన్నారు. ఆదివారం రోజున మండలంలోని మిర్జాగూడ గ్రామంలో నూతన కురుమ సంఘాన్ని ఏర్పాటు చేశారు. మిర్జాగూడ కురుమ సంఘం అధ్యక్షులుగా ఒగ్గు కుమార్, ఉపాధ్యక్షుడిగా కంది లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, కార్యదర్శిగా వంశీ, వినయ్, సాయి, కోశాధికారిగా శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ నూతనంగా నియమితులైన సంఘం కమిటీ సభ్యులు కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘం ఐక్యత కొరకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కురుమ వెంకటేష్, ఒగ్గు మల్లేష్, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాల కల్పనలో

# ప్రభుత్వం విఫలం

***మొదటిపేజీ తరువాయి...*** సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని హర్షగూడ ప్రాథమిక ఉన్నత పాఠశాలను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని డీఈవోతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేయాలనీ సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీలు వేశామని కమిటీల ద్వారా బడ్జెట్ ఇస్తున్నామని, ఆ నిధులతో టాయిలెట్స్ మౌలిక వసతులు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, పాఠశాలల్లో మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందగా ఉందని తెలిపారు. ప్రభుత్వానికి పాఠశాలల్లో కనీస సౌకర్యాలైనటువంటి టాయిలెట్స్ అయినా బాగుచేసే చేత కావడం లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి జీవన శైలితో బాలికల్లో పీసీఓఎస్ సమస్యకు పరిష్కారం



శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15) : జిమ్స్ మెడికల్ కాలేజీ %ంద% ఆసుపత్రి దత్తత గ్రామం పెద్ద గోల్కొండలో, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థినుల్లో పెరుగుతున్న పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్) సమస్యపై అవగాహన కల్పించేందుకు, సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ గైనకాలజిస్ట్ డాక్టర్ ఐ. మానస పాల్గొని, కౌమార దశలో ఉన్న బాలికలకు పీసీఓఎస్ లక్షణాలు, కారణాలు, నివారణ పద్ధతులు ఆరోగ్యకరమైన జీవన శైలి ప్రాముఖ్యతను వివరించారు.అలాగే సరైన ఆహారపు అలవాట్లు, క్రమమైన వ్యాయామం, మానసిక ఒత్తిడి తగ్గించే మార్గాలు ఆరోగ్య పరీక్షల అవసరం గురించి విద్యార్థినులకు స్పష్టంగా తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో ఆరోగ్య అవగాహన పెంపొందడంతో పాటు, భవిష్యత్తులో ఆరోగ్యకరమైన జీవనానికి ఉపయోగపడే జ్ఞానం అందించబడింది.ఈ కార్యక్రమంలో జిమ్స్ వైద్యులు, డాక్టర్ విజయ శ్రీ %ంద% ఇంటర్నె హౌస్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాల హెడ్ మిస్ట్రెస్ మిస్సెస్ లావణ్య మేడం విద్యార్థినులకు డాక్టర్స్ చెప్పిన విషయాలు పాటించాలని ఈ వయస్సు నుంచే మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించాలయి తెలియచేసి..జిమ్స్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు.

# చౌదరి గూడెం ఆర్య సమాజంలో మండల బిజేపి సమావేశం

- ఈనెల 17 న దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సమావేశం
- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేపల్లి అశోక్ గౌడ్, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు లు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:15): ఈ రోజు చౌదరి గూడెం లో నీ ఆర్య సమాజం లో. మండల బి జే పి పార్టీ సమావేశం నిర్వహించారు. %అ%. ఈ సమావేశం బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో జరిగింది. దేపల్లి అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 17 న దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం ఘనంగా జరుపలని ఆయన కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశాడు. అనంతరం రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ మన ప్రియతమ నేత నరేంద్ర మోడీ 75 వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జారుపలని ఆయన తెలిపారు. ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు చేయాల్సిన సేవా కార్యక్రమాలు చేపట్టాలని సుధాకర్ రావు తెలిపారు. నరేంద్ర మోడీ కి 75. వ జన్మదిన సందర్భంగా మండలం 75 యూనిట్లకు తగ్గకుండా రక్తదాన శిబిరాలు నిర్వహించి, ఆత్మనిర్భర భారత్, వికశిత్ భారత్ అంశాలపై అవగాహన చేశారు. మరియు శక్తి కేంద్రం, మండల కేంద్రాలలో, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేపట్టాలని సుధాకర్ రావు తెలిపారు. బీ జె పి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి మాట్లాడుతూ. మండల పరిధిలోని అన్ని గ్రామాల లో బూత్, మండల పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్టోబరు 2. న మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులు అర్పించా లని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో దివ్యంగులకు సన్మానం, దిన్ దయాళ్ కు నివాళలర్పించా లి, మేధావులతో సమావేశం, ఉపకారవేతనాలు పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలని భూపాల్ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయ కురుమయ్య, మండల బి జే పి పార్టీ ప్రధాన కార్యదర్శి లు కొండ శ్రవణ్ కుమార్, గొల్ల రాజు, మండల ఉపాధ్యక్షులు రవి, యాదయ్య, శ్రీను, యాదయ్య, అన్ని గ్రామాల బూత్ స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదలకు సేవ చేసే తపన కలెక్టర్ మను చౌదరిలో ఉంది...



**మొదటిపేజీ తరువాయి...** సోమవారం శామీర్‌పేట్ మండలంలోని దేవరయంజాల్ గ్రామ సేవాలాల్ తండాలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కార మార్గాలు సూచించేందుకు జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి హుస్సేన్ నాయక్ పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. "ప్రజలకు చేయగలిగినంత సేవ చేసినప్పుడే వారు అధికారులను చిరస్మరణీయులుగా గుర్తుంచుకుంటారు. సేవాలాల్ తండా వాసులు దశాబ్దాలుగా దేవాదాయ భూములపై గుడిసెలు వేసుకొని ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు. వారికి పట్టా భూములు కేటాయించే దిశగా కలెక్టర్ ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి" అని అన్నారు.

తండాలో కరెంట్, త్రాగునీరు, డ్రైనేజీ వంటి ప్రధాన సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఒకే మీటరుపై దాదాపు అన్ని కుటుంబాలు కరెంట్ వినియోగించడం వల్ల నెలకు సుమారు రూ.3.5 లక్షల విద్యుత్ బిల్లు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. అలాగే త్రాగునీరు, రోడ్లు, స్మశానవాటిక, అంగన్‌వాడీ పాఠశాల, కమ్యూనిటీ హాల్ వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని కమిషన్ సభ్యుడు కలెక్టర్‌ను అభ్యర్థించారు.

"వారి కనీస అవసరాలు తీరితే పిల్లల భవిష్యత్తు బాగుంటుంది. అందుకే పిల్లలను తప్పనిసరిగా చదివించాలి" అని తండా వాసులకు ఆయన సూచించారు. ఈ క్రమంలో తాను ఎల్లప్పుడూ వారి కోసం కృషి చేస్తానని హుస్సేన్ నాయక్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ,.. "మీ సమస్యలను ప్రత్యక్షంగా చూశాను. మానవతా ధృక్పథంతో వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తాను. ముఖ్యంగా సింగిల్ మీటర్ కరెంట్ సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాను. డ్రైనేజీ, వీధి దీపాలు, త్రాగునీటి సమస్యలను కూడా సంబంధిత శాఖలతో చర్చించి త్వరగా పరిష్కరిస్తాను. పట్టా భూముల విషయంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తాను" అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అనిత, కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, శామీర్‌పేట్ ఎంఆర్ఓ యాదగిరి రెడ్డి, జిల్లా మైనారిటీ అధికారి పద్మజా, తూముకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాత్రికి రాత్రే బస్ స్టాండ్ కూల్చివేత

- రోడ్డుపై ధర్నా చేసిన తండావాసులు
- కేసు నమోదు చేసిన పోలీసులు




గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేసిన బస్టాండ్ ఇదే...

**కోటపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):** కోటపల్లి మండల పరిధిలోని బార్వాద్ తాండ బస్టాండ్‌ను శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కూల్చి వేశారని స్థానికులు తెలిపారు. తండాకు కిలోమీటర్ దూరంలో ఉన్న బస్టాండ్ ను కూల్చడంతో తాండావాసులకు ఎక్కడికి వెళ్లాలన్నా నిలువు నీడ లేకుండా చేయడంతో ఆగ్రహించిన తండవాసులు ఆదివారం ఉదయం మండల టిఆర్ఎస్ అధ్యక్షులు సుందరి అనిల్, మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తో కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దుండగులను పట్టుకొని శిక్షించి గిరిజనులైన తాండవాసులకు న్యాయం జరిగే వరకూ ధర్నా విరమించేది లేదని వారు తేల్చి చెప్పారు. ప్రజా పాలనలో స్పీకర్ సొంత నియోజకవర్గంలో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువైందని వారు తెలిపారు. దుండగులను తొందరగా పట్టుకొని శిక్షించి తాండవాసులకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాబు నాయక్, మాజీ సర్పంచ్ రాంప్రసాద్, సంతు, ప్రేమ్, తాండవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై ధర్నా చేస్తున్న తండావాసులు

# 42 ఏళ్ల తర్వాత అలుగు పారిన పోతాయిపల్లి చెరువు

- గ్రామంలో ఆనందోత్సాహం
- గంగమ్మకు ప్రత్యేక పూజలు

శామీర్‌పేట్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):

మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని పోతాయిపల్లి చెరువు 42 సంవత్సరాల తర్వాత నిండి పొంగిపొర్లింది. చెరువు అలుగు పారడంతో గ్రామంలో ఆనందం నెలకొంది. సోమవారం పెద్ద ఎత్తున గ్రామస్తులు చేరి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దశాబ్దాలుగా నీరు నిల్వకపోయిన చెరువు ఈసారి కురిసిన భారీ వర్షాలతో కళ్లెదుట కట్టెలా నిండిపోవడంతో గ్రామస్తులు ఉత్సాహంతో సంబరా లు జరుపుకున్నారు.

"మన చెరువు మళ్లీ జీవం పొందింది" అంటూ పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ వేడుకల్లో జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తిగుళ్ల హరిబాబు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ దేవరశెట్టి రాజు, వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల బల్వంత్ రెడ్డి, నాయకులు గూడూరు మోహన్ రెడ్డి, చింతల నర్సింహా రెడ్డి, తిగుళ్ల మురళి గౌడ్, తిగుళ్ల దర్శన్ గౌడ్, తిగుళ్ల ప్రవీణ్ గౌడ్, దేవరశెట్టి సురేందర్, కురాకుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## తెల్లవారు నుండి నిలబడితే
# అదే ఒక్క సంచి యూరియా బస్తా...



యూరియ కోసం వందల సంఖ్యలో వచ్చి బారులు తీరినవివిధ గ్రామాల రైతులు

**మొదటిపేజీ తరువాయి...** ఈ విషయాన్ని తెలుసుకున్న మండలంలోని వివిధ గ్రామాల రైతులు సోమవారం తెల్ల వారు జామున సుమారు 3గంటల నుండి రైతు సేవా సహకార సంఘం ముందు పెద్దేముల్, గాజీపూర్, మంబాపూర్, బుద్దారం,రుద్రారం, మారేపల్లి,జనగాం, బండపల్లి, నాగులపల్లి, రుద్రారం, గోపాల్‌పూర్, కొండాపూర్, మారేపల్లితండా, మదనంతపూర్, మన్‌సాన్‌పల్లితో పాటు పలు గ్రామాల రైతులు బారులు తీరారు. తెల్ల వారు జాము నుండి ఎరువుల కోసం నిలబడితే ఒక్క బస్తా యూరియ తప్ప ఒక్క సంచి అధనంగా ఇవ్వడం లేదని పలు గ్రామాల రైతులు అధికారులపై మండి పడుతున్నారు. ప్రభుత్వం ఎరువులు సక్రమంగా సరఫరా చేయకపోవడంతో పెద్దేముల్, తట్టెపల్లి సహకార, రైతు సేవా సహకార సంఘం అధికారులు, సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎరువులు వచ్చాయంటే పోలీసులను అశ్రయించక తప్పడం లేదు. వారు వస్తేనే ఎరువుల టోకన్‌లు సరఫరా తప్ప మిగిత సమయంలో ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు.సోమవారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంలో ఆర కోర ఎరువులు రావడంతో కొంత మంది రైతులు ఎరువులు అందక నిరాషకు గురుయ్యారు. మళ్లీ వచ్చిన వెంటనే తప్పకుండా ఇస్తామంటు చెప్పడంతో పలు గ్రామాల రైతులు అధికారుల తీరు పై మండి పడుతున్నారు. వారం రోజుల నుండి యూరియ కోసం తిరుగుతున్న తమ గోడు ఎవరు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల రైతులు మండి పడుతున్నారు. పంటలు చేతికి వచ్చిన కనీసం యూరియ పంపిణి కాకపోవడం సిగ్గు చేటని అంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఎరువులు సక్రమంగా అందచేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) నిర్వహణకు
# అధికారులు సన్నద్ధంగా ఉండాలి...

**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడు తూ....ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటాను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహిం చాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచర ణ త యారు చేయాలని అన్నారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లో 2002 ఓటరు జాబితా ను 2025 ఓటరు జాబితా తో సరి చూసుకొని త్వరగా మ్యాపింగ్ ప్రక్రియ ను పూర్తి చేయాలనీ ఈ ఆర్‌ఓలను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రేని కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండ్ నెమత్ హాలీ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అర్థిక సహాయం
## కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 15):** దోమ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామం హరిజన్ పొయ్యి కాడి అంతప్పఆదివారం రాత్రి అనారోగ్యంతో మరణించినందున వారి కుటుంబాన్ని ఓదార్చి వారి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సబ్యులకు అంతక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సురేందర్ రెడ్డి, కావాలి గోవర్ధన్,ఏచ్ కృష్ణయ్య,నర్సింలు, ఎస్ కృష్ణయ్య, ఎస్.వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాలగొన్నారు.

# ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెన్షన్లు పెంచాలి

## ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ చెన్నగల్ల శ్రావణ్‌కుమార్‌మాదిగ



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు మంజూరుచేయాలని ఎమ్మార్పీఎస్ నందిగామ మండల ఇంచార్జ్ చెన్నగల్ల శ్రావణ్‌కుమార్‌మాదిగ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్ళు కావస్తున్నా పెంచుతామన్న పెన్షన్ల ఊసే ఎత్తడం లేదని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, గీతాకార్మికులకు ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక గ్రామపంచాయతి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ చెన్నగల్ల శ్రావణ్‌కుమార్‌మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మండలంలోని వివిధ గ్రామాల దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, పలువురు గీతాకార్మికులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్నగల్ల శ్రావణ్‌కుమార్ మాదిగ మాట్లాడుతూ వృద్ధులు, వితంతువుల పెన్షన్లను 2వేల నుండి 4వేల రూపాయలకు అదే విధంగా దివ్యాంగుల పెన్షన్లను 3వేల రూపాయల నుండి 6వేల రూపాయలకు పెంచుతామన్న కాంగ్రెస్ రెండేళ్ళ పాలన పూర్తికావస్తున్నా నేటికి పెంచుతామన్న పెన్షన్ల గురించి మాట్లాడడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎన్నికల మెనిఫెస్టోలో పెందుపర్చిన విధంగా పెన్షన్లను పెంచి పంపిణీ చేయాలని శ్రావణ్‌కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నందిగామ గ్రామకమిటి అధ్యక్షులు జాంగారి రమేష్‌మాదిగ, మహిళా సమాఖ్య గ్రామాధ్యక్షురాలు కోరని మల్లమ్మ, వివిధ గ్రామాల పెన్షనర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాలం గడుస్తున్నా హామీల అమలు లేదు

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నర్సింహ్మా మాదిగ
- పెన్షన్‌ల పెంపు కోసం ఎమ్మార్పీఎస్ దర్నా



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 15): రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్లు పెంచకుండా చోద్యం చూస్తున్నారని, దొంగ హామీలతో గద్దెనెక్కిన సీఎంకు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మా మాదిగ హెచ్చరించారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో చేపట్టిన తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి సందర్బంగా ఫరూఖ్‌నగర్ తహశీల్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మా మాదిగ మాట్లాడుతూ అధికారంలోనికి వచ్చిన వంద రోజుల్లోనే వృద్యాప్త, వితంతు, వికలాంగుల పెన్షన్‌లను డబుల్ చేసి ఇస్తామని మాటిచ్చిన కాంగ్రెస్ నేడు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అధికారంలోనికి రాకముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన విదంగా వెంటనే పించన్లను పెంచి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కల్లేపల్లి బాలరాజు, సంగెం శ్రీనివాస్, ఎర్రోళ్ల సురేశ్, విట్యాల యాదగిరి, చింతకాయల వెంకటేశ్, రాఘువేందర్, సత్యం పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

## ★మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 15): అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. సోమవారం మహేశ్వరం అంగన్‌వాడీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఎన్నికల్లో హమీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కన్వీనర్ కవిత, కందుకూరు మండల కన్వీనర్ శ్రీనివాస్, మండల నాయకులు శేఖర్, ప్రాజెక్ట్ లీడర్స్ లక్ష్మి, సుమతి, తేజరాణి, రాధిక, బామలణి, అంగ న్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు



కొందుర్గు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వైసీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బోధనా అభ్యసన సామాగ్రి మేళాను కృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనా సామాగ్రిని పరిశీలించి సామాగ్రిని తయారుచేసిన ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులైన మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల నుంచి ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, బాలికల ప్రాథమికోన్నత పాఠశాల నుంచి వెంకట్‌రెడ్డి, ఆగిర్యాల పాఠశాల నుంచి ఉషాకిరణ్, చిన్న ఎల్కిచర్ల పాఠశాల నుంచి నర్సింగ్ రావు, ఉత్తరాస్‌పల్లి పాఠశాల నుంచి కృష్ణ, భైరంపల్లి పాఠశాల నుంచి మీన, కేజీబీవి పాఠశాల నుంచి నిస్సి, కల్పన ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో గాయత్రిదేవి, పిఎసిఎస్ చైర్మెన్ సి దామెదర్‌రెడ్డి, శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం కమిటి చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య, నాయకులు కె రాములు గౌడ్, కావలి యాదయ్య, వేణుగోపాల్ గౌడ్, జిబి కృష్ణ, జంగయ్య, బి మాణయ్య, మధుసూదన్‌రెడ్డి, నర్సింలు, రాయికంటి రామస్వామి, నాజర్ అలీ, విశ్రాంత ఉపాధ్యాయులు కె నర్సింలు గౌడ్, పి రాజు గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపినాథ్, ప్రేమ్‌సాగర్, అల్లావుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ల పెంపుకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ముట్టడి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, గీతా, బీడి కార్మికులకు పెంచుతామన్న పెన్షన్లను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జెనిగా శ్రీశైలం మాదిగ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర పెన్షనర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా జెనిగా శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగులకు 3వేల రూపాయలున్న పింఛన్‌ను 6వేలు చేస్తామని, అదేవిధంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీతా, బీడీ కార్మికులకు 2వేల నుండి 4వేల రూపాయలకు పెచడంతో పాటు నరాల క్షీణత గలవారికి 15000 రూపాయల పించను ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 22 నెలలు కావస్తున్నా పెంచుతామన్నా పింఛన్లు పెంచకుండా వికలాంగుల, వృద్ధులు, వితంతువుల అలాగే పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త పెన్షన్ ఇవ్వకుండ మభ్యపెడుతున్నట్లు విమర్శించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, పెన్షనర్లు దయ్యాల శివ, శేఖర్, సువర్ణ ఎండి జాహంగీర్, దయ్యాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బకాయిలు చెల్లించాలని విద్యార్థులు తరగతుల బహిష్కరణ

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15) ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆమనగల్లు పట్టణంలో సోమవారం మాస్టర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తరగతి గదులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యజమాన్యం మాట్లాడుతూ సెప్టెంబర్ 21వ తేదీలోగా రాష్ట్రవ్యాప్తంగా బకాయి ఉన్న 1200 కోట్లను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేకపోతున్నామని వారు వివరించారు. బకాయిలు చెల్లించకుంటే ఈ నెల 15 నుండి నిరవధిక బంద్ పాటిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వంతో కళాశాలల యాజమాన్యాలు జరిపిన చర్చలు విఫలమయ్యాయని తెలిపారు. కళాశాల బంద్ తో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ వెంటనే యాజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాస్టర్ డిగ్రీ కళాశాల లెక్చరర్లు చెన్నయ్య, శివలింగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఫోటో 15 ఏఎంజిఎల్ 03 కళాశాల ముందు ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు లెక్చరర్లు.



# రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉంచుతాం

## జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం

**కోటపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15 ):**
కోట్ పల్లి మండలోని చందన గిరి కోటలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రెండు మూడు రోజుల్లో కోట్ పల్లి మండలానికి చెందిన రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచుతామని అన్నారు. రైతులు అడిగిన విధంగా, వచ్చే ఇండెంట్ నుండి 20 టన్నులు వచ్చేలా కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. నానో యూరియా వాడకం రైతులకు కలిగే లాభాలను వివరించారు. నానో యూరియా కొన్న రైతులకు ప్రమాద బీమా కల్పిస్తుందని గుర్తు చేశారు. తక్కువ ఖర్చుతో యూరియాతో వచ్చే అన్ని రకాల లాభాలు, నానో యూరియా పిచికారీ చేయడం ద్వారా వస్తుందని అన్నారు. రైతులకు అతిగా యూరియా వాడకం



**రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం**

వలన నెలకు ఆరోగ్యం దెబ్బ తింటుందని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి కర్ణాకర్ రెడ్డి, విస్తరణ అధికారి సందీప్, అధ్యక్షులు శ్రీను, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పెద్దేముల్‌లో ప్రజావాణీ అంటే ముగ్గురే దిక్కు...

## జాడలేని విద్యుత్, రెవెన్యూ,ఆరోగ్య, వ్యవసాయ అధికారులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15)ః
ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరుగు ప్రజా వాణీ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలున్నా, పెద్దేముల్ మండలంలో మూడు, నాలుగు శాఖల అధికారులు తప్ప మిగిత శాఖల అధికారులు జాడ లకుండా పోతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్, వైద్య, వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ ,విధ్య, అటవి శాఖతో పాటు పలు శాఖల అధికారులు జాడ లేకుండా పోయారు. సోమవారం జరిగిన ప్రజా వాణిలో ఎంపీడీఓ,ఉపాధి హమి, మహిళ సమైఖ్య అధికారులు తప్ప ఎవరు హజరు కాకా పోవడంతో ప్రజా వాణీ కళ తప్పింది. కాగ రెవెన్యూ శాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు నామ మాత్రంగా అప్పు డప్పుడు హజరవుతున్నారని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. పలు అంశాల పై పిర్యాదులు చేయాలన్న పలు శాఖల అధికారులు లేక ఎంపీడీఓ లేదా, ఉపాధి పీఓలకు పిర్యాదులు అందచేయ వలసి వస్తుందని అంటున్నారు.కాగ ఇప్పటి వరకు విద్యుత్‌తో పాటు పెంక్షన్‌లపై పిర్యాదులు చేసిన నేటి వరకు ఒక్కటి అమలు కాలేదని పెద్దేముల్, నాగులపల్లి, జనగాంతో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. ముఖ్యంగా పంట పోలాల్లో విద్యుత్ వైర్లు వ్రేలాడటం, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఫీజులు సక్రమంగా లేక కరెంటు కట్ కావడంతో పాటు పలు




సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్న తమ గోడు ఎవరికి చెప్పాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. అంతేగాకుండా పలు శాఖల అధికారులు ఇష్టం వచ్చినట్లు వస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ప్రజా వాణీ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గోనేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. సోమవారం జరిగిన ప్రజా వాణీ కార్యక్రమంలో ఎంపీడీఓ రతన్‌సింగ్ ,ఉపాధి ఏపిఓ నర్సిములు, మహిళ సమైఖ్య అధికారులతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# మిషన్ భగీరథ నీరు వచ్చె దెప్పుడో?

## సమయానికి ట్యాంకర్‌ల నీరు అందక ఇబ్బందులు పడుతున్న ప్రజలు



పెద్దేముల్ మండల కేంద్రంలో ట్యాంకుల ద్వార నీరు సరఫరా చేస్తున్న పంచాయతి సిబ్బంది



పెద్దేముల్‌తండా నీరు సరఫరా చేస్తున్న దృశ్యం

పెద్దేముల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15)ః
మిషన్ భగీరథ నీరు రాక మూడు రోజుల నుండి మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పలు గ్రామాలల్లో గ్రామ పంచాయతి ట్యాంకర్‌ల ద్వార పంచాయతి అధికారులు నీరు సరఫరా చేయగా, ట్రాక్టర్‌లు లేని గ్రామాలల్లో ప్రజలు వ్యవసాయ బోరు బావుల వద్ద, బోరుల వద్ద నీరు తెచ్చుకోని గాలం గడుపుతున్నామని పెద్దేముల్ మండలంలోని మారేపల్లితండా, హన్మాపూర్, గిర్మాపూర్, పాషాపూర్, ఖాణాపూర్, ఎర్రగోడుతండా,జైరాంతండాతో పాటు పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.
ముఖ్యంగా కోన్ని సమయాలల్లో కంరెంటు సక్రమంగా లేక పోవడంతో గంటల తరబడి పంట పోలాల వద్ద వేచి ఉండవలసి వస్తుందని అంటున్నారు. ట్యాంకర్‌ల ద్వార సరఫరా చేస్తున్న నీరు పూర్తి స్థాయిలో సరిపోక నానా ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):**
పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు సావిత్రి ఇంటికి ముగ్గు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇంటింటికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గుండ బాలకృష్ణ, వేముల రాములు, ఉప్పు శివకుమార్, కారోబార్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు సమస్య పరిష్కరించాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య
- ప్రజావాణిలో కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు



**యాలాల మేజర్ న్యూస్ :(సెప్టెంబర్ 15)** మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజావాణిలో మిషన్ భగీరథ త్రాగునీ రావడం లేదని కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు,ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ..యాలాల మండలంలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ త్రాగునీరు రాక మండలంలోని ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గ్రామాలలో మిషన్ భగీరథ త్రాగునీరు రాకపోతే వివిధ గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే మండలంలోని ప్రజలందరూ త్రాగునీరు కోసం ఇబ్బందులు గురవుతున్నారు.ఇప్పటికైనా స్థానిక ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నీల్ల కోసం తక్షణమే చర్యలు తీసుకొని త్రాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో మండలంలోని మహిళలతో కలసి ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని,హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మెట్లి కృష్ణ,మలిగేరి నర్సిములు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం...

## మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పెట్, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 15):** ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుంది అని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశానుసారం సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్ 10 లక్షల 37,000 రూపాయలు 20 మంది లబ్ధిదారులు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందిన వారికి ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ గౌడ్, సురేందర్, రఘురాం రెడ్డి,మహేందర్ చారి,వెంకటయ్య ,ప్రతాప్ రెడ్డి, గిరి సింగ్, అప్సర్, నర్సింలు,కావలి శ్రీనివాస్ ,మండల్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

## యాలాల ఎస్ఐ విఠల్‌రెడ్డి



**యాలాల మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 15)**
ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను యాలాల ఎస్ఐ విఠల్‌రెడ్డి పట్టుకున్నారు. మండలం పరిధిలో సోమవారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు యాలాల పోలీసులకు సమాచారం అందింది.నమ్మదగిన సమాచారం మేరకు దేవనూర్ సమీపంలో పోలీసులు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని దేవనూర్ వాగు నుంచి దుబ్బతండకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ శ్రీనివాస్,వర్త్య పవన్ లను విచారించారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను పోలీసస్టేషన్‌కు తరలించారు.

## బాధిత కుటుంబానికి ఏమిరెడ్డి వారి ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): మండల పరిదిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన సొట్టు అంజయ్య ఈ నెల 14వ తారీకు మృతి చెందడం జరిగింది. అంజయ్య మృతి విషయం తెలుసుకున్న గౌరి జువెలర్స్ ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ ఏమిరెడ్డి పాండురంగారెడ్డి బాదిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తమ తల్లిదండ్రులు ఏమిరెడ్డి సుదర్శనమ్మ అల్వాల్‌రెడ్డి, ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డి జ్ఞాపకార్థం బాదిత కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి 3వేల రూపాయలు అందజేయగా మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ 1వేయి రూపాయల ఆర్థిక సాయం మాజీ ఎంపిటీసీ దాసరి యాదయ్య ద్వార అందజేశారు. ఈ కార్యక్రంలో మాజీ ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్‌రెడ్డి, కడారి యాదయ్య, కడారి పర్వతాలు, కాలూరి రామచంద్రయ్య, తదితరులు పాల్గోన్నారు.

## రాజకీయ కక్ష్యకు పాల్పడుతున్నారు..!

▶▶ అర్హత ఉన్నా దక్కని ఇందిరమ్మ ఇండ్లు ▶▶ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 15) : కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హత ఉన్న వారికి కూడా సంక్షేమ పథకాలు అందించకుండా రాజకీయ కక్ష్య చూపుతున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సి నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం కందివనం గ్రామంలో ఆయన పర్యటించారు. అర్హత ఉన్నా తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని వికలాంగుల కోరిక మేరకు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్సీ వారి వద్దకు వెల్లి పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో అనారోగ్యానిక గురైన పలువురికి స్థానిక నాయకుల చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, రాధాకృష్ణ, శివజ్యోతి, అమృనాయక్, శేరిశ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య, శివశంకర్, పెంటయ్య,గుట్ట రాజు, గోపాల్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రీజినల్ రింగ్‌రోడ్ ఆలైన్ మెంట్ తక్షణమే మార్చాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): రీజినల్ రింగ్ రోడ్ ఆలైన్ మెంట్ తక్షణమే మార్చాలని రైతుసంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్,కానుగుల వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో భూ నిర్వాసితులతో కలిసి ర్యాలిగా వెళ్లి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఇట్టి కార్యాక్రమాన్ని ఉద్దేశించి రామచందర్ మాట్లాడుతూ..వందల ఎకరాల భూములు ఉన్న భూస్వాములను వదిలి వేసి చిన్నసన్నకారు రైతుల భూముల నుండి ఆర్ఆర్ఆర్‌ను తీసుకెళ్తు పేదల భూములను అక్రమించుకోవడం దారుణమన్నారు. కావాలనే పేద రైతుల భూములు కోల్పోయేలా సీఎం రేవంత్‌రెడ్డి ఆలైన్‌మెంట్ మార్చారని అన్నారు. పాత అలైన్‌మెంట్ ప్రకారం రోడ్డు వేయాలని రైతులు కోరారు.లేనిచో రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గమ్మడి కురుమయ్య, శివశంకర్, అంకగళ్ల కుమార్, వెంకటస్వామి,లక్ష్మయ్య, నిర్మల,సువర్ణ,లక్షయ్య,శంకర్, చెన్నారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి,చిట్టెమ్మ, పరందాములు, నారాయణ, పర్వత్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, భారతమ్మ, రాములమ్మ యాదిరెడ్డి, శ్రీనివాసులు, రమేష్, శ్రీనివాస్, శ్రీరాములు, మల్లయ్యమత్యాలమ్మ, నరసమ్మ, శంకరయ్య, శ్రీను, చెన్నయ్య, వాసురామ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంచాలని కోరుతూ తాసీల్దార్‌కు వినతి




కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ కేశంపేట తాసీల్దార్ ఆజం అలీకి సోమవారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్ లబ్దిదారులు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా వికలాంగులకు 6 వేలు, వృద్దులు, వితంతువులు, ఒంటరి స్త్రీలు, చేనేత, గీతా కార్మికులకు 4 వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచకపోతే మరో ఉద్యమం ప్రారంభిస్తామని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను, నాయకులు కిరణ్‌మాదిగ, సిలివేరి యాదమ్మ, మైసయ్య, గంజాయి ధశరథం, రమేష్, మల్లయ్య, యాదయ్య, నిర్దవెల్లి యాదయ్య, పెన్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఫింఛన్లు పెంచాలని తహాశీల్దార్ కార్యాలయం ముట్టడి




మహేశ్వరం,మేజర్ న్యూస్ (సెప్టెంబరు 15) : పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహాశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం అధికారులకు కొత్త పింఛన్ల మంజూరుతో పాటు పాత పెంఛన్లుపెంచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల లోపు పింఛన్లు పెంచకపోతే తమ సత్తా చూపిస్తామని హెచ్చారించారు.పెంఛన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేయాడానికి పింఛనుదారులంతా సిద్దంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపేందర్ మాదిగ,బాబు మాదిగ,గణేష్ మాదిగ,కృష్ణ ,నవీన్, జంగయ్య, శ్రీకాంత్, అశోక్, రాజు,చంద్రయ్య,లావణ్య,మల్లమ్మ,ఎల్లమ్మ,వెంకటమ్మ, యాదయ్మ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ స్టూడెంట్ ఫర్ దెవ లప్మెంట్ కన్వీనర్ డిల్లీ బాను ప్రసాద్ డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని సోమవారం ఏబీవీపీ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి, శ్రీశైలం జాతీయ రహదారిపై భైరాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాను మాట్లాడుతూ... గత బీఆర్ఎస్, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు, ఉన్నత విద్యాభ్యాసానికి దూరం అవుతున్నారని ఆవేదన చెందారు. విద్యార్థులకు మీరు ఇచ్చేది బిక్షకాదు, వారి హక్కు అని అది గుర్తు పెట్టుకోవాలని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేవలం రాష్ట్రంలో డైవెర్షన్‌పాలిటిక్స్ చేస్తున్నారని, మాటలతో మభ్యపెడుతూ రోజులు గడుపుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించపోకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి గంగవరం వినయ్, ధరణి,మహేష్, నందు, వరుణ్, విశ్వనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా వెంకట్రామ్‌రెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం పీఐసీ అధ్యక్షులుగా సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా సహకార అధికారి ఉత్తర్వుల మేరకు సోమవారం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో భాద్యతలు సీకరిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంఘం నందు రైతులకు అన్ని రకాల ఋణాలను అందించడం, రైతులకు సకాలంలో ఎరువుల పంపిణీ, సంఘం అభివృద్ధి కృషి చేస్తానని ఆయన తెలిపారు.కార్యక్రమంలో పీఐసీ పాలకవర్గ సభ్యులు సాధ పాండురంగారెడ్డి,గౌరపర్వతాలు, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ ఎంపీపీ పల్స మహేష్ గౌడ్, నాయకులు రాణప్రతాప్‌రెడ్డి, ఇంజమూరి రామచంద్రారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, బొమ్మకూరి ప్రశాంత్ కుమార్, సురేందర్, సురసాని వీరారెడ్డి, అనేగౌని పాండుగౌడ్,డిల్లీ శ్రీధర్, బొర్ర రాములు, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి, సిబ్బంది, రాములు, రైతులు పాల్గొన్నారు.

## పింఛన్లు పెంచే వరకు పోరాటం

▶▶ వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అద్యక్షులు కాళ్ల జంగయ్య

▶▶ దివ్యాంగులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15) : ప్రభుత్వం ఆసరా, చేయూత పింఛన్లు పెంచే వరకు పోరాటం కొనసాగిస్తామని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అద్యక్షులు కాళ్ల జంగయ్య స్పష్టం చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, అనంతరం తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాళ్ల జంగయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ. 4వేల నుండి 6 వేలకు, వృద్ధులకు వితంతు మహిళలకు పింఛన్లు 2వేల నుండి 4వేలకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి తప్పవద్దన్నారు. దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు కొద్ది పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం చేయడానికి పెన్షన్ దారులు సిద్ధంగా ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్లు పెంచకపోతే పింఛన్ దారుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ మండల అద్యక్షుడు అశ్వాల బాల్‌రాజ్, ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు పల్లాటి సుధాకర్ మాదిగ, సీనియర్ నాయకులు జంగయ్య, చీర దానయ్య, రావుల అంజమ్మ, పింఛన్ దారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల ముందస్తు అరెస్ట్



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడికి బయలుదేరిన అంగన్‌వాడీ కార్యకర్తలను కేశంపేట పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. భద్రత చర్యల్లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలను పోలీస్‌స్టేషన్ తరలించారు. అరెస్టు చేసిన వారిల్లో గంప లక్ష్మీ, సిరిపోలు సులోచన, జెట్టూరి మంజుల, కరూర్ పద్మావతి, మెతుకుపల్లి సుగుణ, జంగి అమృతలు ఉన్నారు.

# దినదినం గండంగా విద్యుత్ అధికారుల పనితీరు

## రాత్రీ పగలు కూడ విదులు చెయ్యాల్సిందే..



మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15)
నేటి యుగంలో విద్యుత్ లేనిది కనీసం రాత్రీ భోజనం సైతం విద్యుత వచ్చిన తర్వాత చెద్దామనీ ప్రతి దానికి విద్యుత్‌పై ఆధారపడుతూ విద్యుత్ వినియేగ దారులు విద్యుత్ అధికారులపై వత్తిడి తేవడం సర్వసాదారణం అవుతుంది. విద్యుత్ అధికారులు రాత్రీ పగలు విదులు నిర్వయిస్తూ దినదినం గండంగా మారిందనీ ఏక్షణం ఏమవుతుందో ఎక్కడి నుండి ఫోన్ వస్తుందో అంటూ 24 గంటలు విధులునిర్వయిస్తూ వినియేగ దారులకు విద్యుత్ అంతరాయం లేకుండా విదులు నిర్వయిష్తూన్నారు. కొన్నిసార్లు లైన్ బ్రేక్ అవ్వడంతో ఎక్కడ బ్రేక్ అయిందో తెలియకలైన్ వెంట కిలో మీటర్ల కొద్ది వెతికి వెతికి లైన్ చక్క దిద్దాల్సి వస్తుందనీ కొందరు విద్యుత్ అధికారులువాపోతున్నారు. రాత్రీ పగలు విద్ధు నిర్వయించినా కొన్ని సార్లు పై అధికారుల ఆగ్రహానికి గురి కావలసివస్తుందనీ కొందరు అధికారులు వాపొతున్నారు.

నేడు ఇంత విద్యుత్ అవసారాలు పెరిగినా పోల్స ఎక్కాలంటే పురాతన పద్దతులే ఉండడడం వలనకాళ్ళతోనే పోల్స ఎక్కడం విద్యుత్ స్తంబం పై పక్షలా వేలాడుతూ విద్యుత్‌విద్యుత్ వైర్ల మరమ్మత్తులు చేయడం పరిపాటిగానే సాగుతుంది కనీసం పోల్స పై ఎక్కాలంటే కనీసం నిచ్చన లాంటివి ఏర్పాటు చేసి ఓ శాహానం ఏర్పాటు చేస్తే కొంత సిబ్బందికి ఊరటగా ఉంటుందనీ కొందరు సిబ్బంది వాపోతునా ్నరు. కొందరు కింది స్థాయి సిబ్బందికి చాలి చాలనీ జీతాలతో భార్య పిల్లను విడిచి రాత్రీ పగలు విధులు నిర్వయిస్తున్న సరైన జీతాలు లేక ఓపూట పస్తులండే స్థితి దాపురిస్తుందనీ కొందరు కింది స్థాయి సిబ్బంది వాపోతున్నారు. పనికి తగ్గ జీతం ఇవ్వాల నీకనీస కార్మిక చట్ట పద్దతిపైన ఆజీతాలు చెలించి ఉద్యోగభద్రత కల్పించాలనీ కొందరువిద్యుత్ ఉద్యోగులు కొరుతున్నారు.

# రోడ్డు విస్తరణలో బాధితులను ఆదుకోవాలి

## ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్




**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 15):** కొడంగల్‌లో జరుగుతున్న రోడ్డు విస్తరణలో ఇళ్లు, దుకాణాలను కోల్పోతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ అభివృద్ధికి వ్యతిరేకం కాదన్నారు. రోడ్డు విస్తరణలో బాధితులకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం హామీ ఇవ్వాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ముందు చిరువ్యాపారుల డబ్బాలను తొలగించడంతో ఉపాధి కోల్పోయారని, బస్టాండ్‌లో దుకాణ సముదాయాలను ఏర్పాటు చేయలన్నారు. ప్రభుత్వం దుకాణ సముదాయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బస్టాండ్ స్థలంలో చిరువ్యాపారుల డబ్బాలు వేయిస్తామన్నారు.

# ఆత్మీయ వీడ్కోలు సమావేశం



**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15)ః**
దోమ మండల పరిధిలోని బుద్లాపూర్ ప్రాథమిక పాఠశాల యందు కె.లక్ష్మణ ఆత్మీయ పదోన్నతి బదిలీ వీడ్కోలు సమావేశం లక్ష్మణ్ 2018 నుండి 2025 ఆగస్టు వరకు బుద్లాపూర్ పాఠశాలలో విధులు నిర్వహించి అనేక మంది విద్యార్థులకు ఉన్నత చదువులు నేర్పడం జరిగింది. గ్రామంలోనివిద్యార్థుల తల్లిదండ్రులలతో సమావేశాన్ని ప్రతి నెల ఏర్పాటు చేసి విద్యార్థులు బడికి వచ్చే విదంగాప్రయత్నం చేశారు. బుద్లాపూర్ పాఠశాలలో సుదీర్ఘ కాలం పని చేసి ప్రమోషన్ పై బయో సైన్స్ ఉపాధ్యాయుడిగా బొంరస్ పెట్ మండలం చౌదర్ పల్లి పాఠశాలకు వెళ్లడం జరిగింది. సేవలను గుర్తించి సోమవారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి వెంకట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య సార్ అదేవిధంగా కాంప్లెక్స్ కార్యదర్శి వెంకట్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు సువర్ణ,భీమ్లా,మధు కిష్టాపూర్ కాంప్లెక్స సి ఆర్ పి రెడ్యానాయక్ గ్రామపెద్దలు నర్సప్ప, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):** స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించి బిజెపి నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకువెళ్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలు కాని హామీల గురించి ఇంటింటికి చేరవేయాలి అన్నారు. అనంతరం వివిధ పార్టీల నుండి బిజెపి పార్టీలో చేరారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా జక్లపల్లి కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్ చౌహన్, మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రలింగం, వీరారెడ్డి, కృష్ణయ్య, ఎన్నికల కో కన్వీనర్ గాదె మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి పెరమళ్ళ వెంకటేష్, ఓబీసీ మోర్చ అధ్యక్షులు చలివేంద్రం మహేష్, శక్తి కేంద్ర పతంజలి రమేష్, వెంకటేష్ గౌడ్, లాలు, యువ నాయకులు బాయికడి వెంకట్, మల్లేష్, మారుతీ, శ్రీనివాస్, ప్రవీణ్, అశోక్, పోషయ్య, యాదగిరి, తిరుపతయ్య, కేశవులు,శివ, ఆనంద్, సత్యం, శివసాయి, రాజు, బాలకృష్ణ, చిల్ల సత్యమ్మ, జగన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తూము కుంట పురపాలక సంఘంలో వర్ష బీభత్సవం

## పలు స్కూళ్లు, కళాశాలలకు వెళ్లే రోడ్లు జలమయం



నీట మునిగిన పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రధాన ద్వారం

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):** తూముకుంట పురపాలక సంఘం లో జోరుగా వర్షం కురిసి పలు చెరువులు అలుగు పారాయి. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తూముకుంట, పోతాయిపల్లి చెరువులు అలుగు పోశాయి. రాజీవ్ రహదారి (హైదరాబాద్–కరీంనగర్)తో పాటు ప్రక్కనగల పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ గేటు గుండ నీరు ప్రవహిస్తుండంతో వాహనాల రాకపోకులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. శామీర్ పేటలోని తెలంగాణ సాంఘిక గురుకుల కళాశాలకు వెళ్లే రోడ్డు నీట మునగడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. దేవరయంజాల్ నుండి కొంపల్లికి వెళ్లే దారిలో గల మహాలక్ష్మి వెంచర్ వద్ద వర్షం నీరు ప్రవహించడంతో కాలనీవాసులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.


దేవర యంజాల్ మహాలక్ష్మి వెంచర్ వద్ద రోడ్డుపై ప్రహవిస్తున్న వర్షపు నీరు

# రేపటి నుండి స్వాస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్

## • జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. లలితా దేవి



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15)ః

రేపటి నుండి స్వాస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. లలితా దేవి తెలిపారు. సోమవారం డిఎం ఎచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎం అండ్ ఎచ్ఓలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సెప్టెంబర్ 17న వికారాబాద్ పట్టణంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో విధులు నిర్వహించడానికి నియమించిన వైద్యులు మరియు సిబ్బంది అందరూ కూడా విధులకు హాజరై సమన్వయంతో పనిచేసేలా చూడాలని సూచించారు. అక్టోబర్ రెండవ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే మహిళా ఆరోగ్య క్యాంపు ల గురించి చర్చించి ప్రణాళిక చేసుకోవడం అయినదని జూమ్ విధానం ద్వారా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు కమిషనర్ అన్ని జిల్లాలలోని వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో క్యాంపుల ఏర్పాటు గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి హెల్త్ క్యాంపులలో మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు పనిచేయాలని ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, డిసిఎచ్ఎస్ డాక్టర్ ఆనంద్, తాండూర్ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మాలతి, కొడంగల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత, డిప్యూటీ డిఎం అండ్ ఎచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ పవిత్ర, డాక్టర్ బీబీ జానీ, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ గోపాల్, డాక్టర్ నిరోషా, డాక్టర్ ప్రవీణ్ , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి డిప్యూటీ డెమో శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు అంగన్‌వాడీల ధర్నా

- అడ్డుకున్న పోలీసులు, పోలీస్‌స్టేషన్‌కు తరలింపు
- ప్రీ ప్రైమరీ వ్యవస్థతో కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన



పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్‌లు

**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 15):** ప్రీ ప్రైమరీ వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్‌లు సోమవారం సీఐటీయూ జిల్లా నాయకుడు బుస్స చంద్రయ్య ఆధ్వర్యంలో కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీల ధర్నా నేపథ్యంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సైలు సత్యనారాయణ, యాదగిరి తదితరులు పోలీసు సిబ్బందితో వారిని అక్కడి నుంచి పోలీస్‌స్టేషన్‌కు తరలించేందుకు యత్నించగా పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లను, సీఐటీయూ నాయకులను వాహనాల్లో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్‌లో అంగన్‌వాడీ టీచర్‌లు, సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే చాలిచాలనీ వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రీ ప్రైమరీ వ్యవస్థను తీసుకువచ్చేందుకు ప్రయత్నించడం సరైంది కాదన్నారు.


అంగన్‌వాడీ టీచర్‌లను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ఈ వ్యవస్థతో తమ ఉద్యోగాలు పోవడంతో పాటు కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ, ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాల్లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం సరైంది కాదన్నారు. విద్యాబోధన బాధ్యతను అంగన్‌వాడీలకు మాత్రమే ఇవ్వాలన్నారు. ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు విద్యతో పాటు, పౌష్టికాహారాన్ని అందిస్తూ మానసిక, శారీరక అభివృద్ధికి గత 50 సంవత్సరాలుగా పాటుపడుతున్న అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ విధానాన్ని వెంటనే మార్చుకొని అంగన్‌వాడీలకు అదనపు వేతనం చెల్లించి, పీఎం శ్రీ, ప్రైమరీ స్కూల్లో బాధ్యతను అప్పగించాలన్నారు.

అదే విధంగా ఐసీడీఎస్‌కు సంబంధం లేని బీఎల్ఓ తదితర అదనపు పనులను వెంటనే రద్దు చేయాలన్నారు. అంగన్‌వాడీ టీచర్, హెల్పర్స్ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, నరసింహ, జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా నాయకుడు బుస్స చంద్రయ్య, అంగన్‌వాడీ టీచర్‌లు

# ధారూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరును అభినందించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



**ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):** ధారూర్ పోలీస్ స్టేషన్‌ను వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ భవనం, పరిసరాలను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, పోలీస్ సిబ్బందికి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన స్టేషన్‌లో ఉన్న రికార్డులు, కేసుల వివరాలు, విచారణ పురోగతి, వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. ముఖ్యంగా, మహిళలు,పిల్లల



భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణలో స్థానిక ప్రజల సహకారం చాలా ముఖ్యమని, కాబట్టి కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. స్టేషన్ సిబ్బంది పనితీరును అభినందించి,మరిన్ని మెరుగైన సేవలందించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘురామ్, ధారూర్ ఎస్సై రాఘువేందర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని సోమవారం దేవదాయ శాఖ అధికారులు లెక్కించారు. సుమారు 6 నెలలకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని, దేవాదాయ శాఖ ఈవో మురళీకృష్ణ, జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి ఈవో వై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, ఆలయ కమిటీ డైరెక్టర్స్ చీమలదరి చెన్నయ్య, కానుగుల భాస్కర్, గుర్జని రాధిక శ్రీనివాస్,గొండ్యాల శేఖర్, ఎలకపల్లి అనిత, గ్రామ పెద్దల పర్యవేక్షణలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 2025 మార్చ్ 24వ తేదీ నుంచి సెప్టెంబర్ 15 వరకు, 1లక్ష 10 వేల 597 రూపాయల గా హుండీ ఆదాయం వెల్లడయ్యిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి గ్రామ నాయకులు లాల్ సతీష్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్, కే నందీశ్వర్, ఇసంపల్లి రాజు గౌడ్, ఈరంకి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ప్రజావాణికి 103 ఫిర్యాదులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డిఆర్ఓ మంగ్లీ లాల్, ఆర్‌డిఓ వాసు చంద్రలకు విన్నవిస్తూ ఫిర్యాదులు సమర్పించా రు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బిజెఎంసిలో 8.82 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15)** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ వార్డులలో సోమవారం 8.82 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. కార్పొరేషన్ పరిధిలోని 14, 21, 1, 7, 8, 18, 10, వార్డుల లోని పి బి ఎల్ సి టి, చంద్రికా నగర్, సుబ్రహ్మణ్యం కాలనీ, శివ సాయి నగర్, తిరుమల హిల్స్, కేకే కాలనీ, నర్సిరెడ్డి కాలనీ, వైష్ణవి ఒయాసిస్, సిరిమల్లె , శ్రీనివాసం, అరుణోదయ , సాయిబాబా నగర్ కాలనీలలో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల వెడల్పు పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు మొదలైన ముఖ్యమైన పనులు చేపట్టనున్నారు. ఈ పనుల ద్వారా ఆయా కాలనీలలోని ప్రజల రవాణా, పారిశుద్ధ్య సమస్యలు తీరి, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బండ్లగూడ జాగీర్ అభివృద్ధికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే వారు ఉపాధ్యాయులు



**కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15):** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తమ జ్ఞానాన్ని అందించే వారు ఉపాధ్యాయులని ప్రిన్సిపల్ విష్ణుప్రియ అన్నారు. కందుకూరు మండలం నేదునూరు మోడల్ స్కూల్‌లో జువాలజీ ఉపాధ్యాయురాలు కుముదిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా కుముదిని మాట్లాడుతూ..ఉపాధ్యాయులకు అవార్డులు విద్యార్థులు ఉత్తమ స్థాయికి ఎదిగినప్పుడే నిజమైన బహుమతి అని అన్నారు. విష్ణుప్రియ మాట్లాడుతూ..విద్యార్థులకు నడవడికను తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యం అన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థి అని పుస్తకాలను చదివి వాటి ద్వారా జ్ఞానాన్ని సంపాదించి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలన్నదే లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసా చారీ, పుష్పలత, గురురాజరెడ్డి సునీత, వెంకటరమణ, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ధర్నా - అర్హులందరికీ కొత్త పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్

- మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఆందోళన - అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం
- వికలాంగులకు రూ.6,000 - ఇతరులకు రూ.4,000 పెంచాలని విజ్ఞప్తి
- "కాంగ్రెస్ వాగ్దానాలు మాటల్లోనే.. అమలులో లేవు" - పాలడుగు భాస్కర్
- జిల్లాలో 1.49 లక్షలమందికి ఆసరా పెన్షన్లు - 25 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో...



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 15):** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, వికలాంగుల పెన్షన్లు రూ.6,000/-లకు, ఇతర పెన్షన్లు రూ.4,000/-లకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ డి.విజేందర్ రెడ్డి కి ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు.

ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ హాజరయ్యారు. కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జె.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ,.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు తన ఎన్నికల వాగ్దానాలను అమలు చేయలేదని విమర్శించారు. పేదలకు కొత్త ఆసరా పెన్షన్లు ఇవ్వలేదని, పెన్షన్ మొత్తాలను పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ప్రజా పాలన పేరిట దరఖాస్తులు తీసుకుని వాయిదా వేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగులకు రూ.6,000/-, ఇతరులకు రూ.4,000/- పెన్షన్లు ఇస్తున్నారని, కానీ ధనిక రాష్ట్రం తెలంగాణలో మాత్రం అమలు చేయకపోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ,.. 2025 ఏప్రిల్ 30 నాటికి జిల్లాలో మొత్తం 1,49,482 మందికి ఆసరా పెన్షన్లు అందుతున్నాయని తెలిపారు. వీటిలో వృద్ధాప్య పెన్షన్లు 61,742, దివ్యాంగులు 22,037, వితంతువులు 58,915, ఒంటరి మహిళలు 5,876, ఇతరులు 912 ఉన్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, కొత్తగా ఎవరికీ పెన్షన్లు ఇవ్వలేదని అన్నారు.

ఇప్పటికే ఉన్న పెన్షన్లు కూడా వివిధ కారణాలతో తగ్గిస్తున్నారని, దీంతో పేదలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర సెక్రటేరియట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, సిపిఎం నేతలు జె.చంద్రశేఖర్, కోమటి రవి, ఏ.అశోక్, ఎం.వినోద్, మీసాల శ్రీనివాస్, ఐ.రాజశేఖర్, ఎన్.శ్రీనివాస్, రాథోడ్ సంతోష్, లింగస్వామి, నరేష్, లక్ష్మణ్, సబిత, ఎం.శంకర్, అలాగే గణేష్, మంగ, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# "స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్"

- సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో...



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):**

కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, తెలంగాణ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్నారు.

**ఆల్వాల్‌లో ప్రారంభోత్సవం:**

ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం ఆల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరగనుంది. ప్రభుత్వం ప్రకటించిన సెలవులను మినహాయించి 12 రోజులపాటు జిల్లా ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానల్లో మహిళలకు ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య పరీక్షలు జరగనున్నాయి.

**మహిళల ఆరోగ్యం - కుటుంబాల శక్తి:**

ఈ అభియాన్ ప్రధాన లక్ష్యం "మహిళల ఆరోగ్యం - శక్తివంతమైన కుటుంబాలు". ఈ నేపథ్యంలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, రక్తహీనత, క్యాన్సర్, క్షయవ్యాధి, సికిల్ సెల్ వ్యాధుల స్క్రీనింగ్ చేయడం జరుగుతుంది. అలాగే తల్లి-శిశు ఆరోగ్య సేవలు, పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత, షుగర్ సమస్యలపై ప్రత్యేక పరీక్షలు, సలహాలు కూడా ఇవ్వబడతాయి.

**పాఠశాలల్లోనూ కార్యక్రమాలు:**

ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అవసరమైన వారిని ప్రత్యేక ఆరోగ్య శిబిరాలకు తరలించే ఏర్పాట్లు చేయనున్నారు.

**అదనపు రాధిక గుప్తా ఆధ్వర్యంలో సమీక్ష:**

ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆధ్వర్యంలో కన్వర్జెన్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, జిల్లా మహిళా అండ్ శిశు సంక్షేమ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా ప్రోగ్రాం అధికారులు, వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. విభాగాల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన చర్యలపై చర్చించారు. జిల్లాలోని ప్రతి మహిళా, బాలికకు ఆరోగ్య సేవలు చేరేలా సమగ్ర ప్రణాళిక రూపొందించారు.

**రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్:**

ఈ కార్యక్రమానికి సంబంధించి రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్ కూడా జరిగింది. సెక్రటరీ (ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ), కమిషనర్ (హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్), కమిషనర్ (వైద్య విధాన్ పరిషత్), కమిషనర్ (మహిళా అండ్ శిశు సంక్షేమ శాఖ) మార్గదర్శకాలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా వైద్య ఆరోగ్యాధికారి కార్యాలయంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్. సి. ఉమా గౌరి, మహిళా, శిశు సంక్షేమ అధికారి శారద, ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి
- అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( సెప్టెంబర్, 15):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి, ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల దరఖాస్తులను అదనపు కలెక్టర్లు డి. విజయేందర్ రెడ్డి, రాధిక గుప్తా కలిపి మొత్తం 113 దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని సూచించారు. ఎంతో శ్రమ, వ్యయంతో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలనే నమ్మకంతో వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.

అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల విషయంలోనూ అర్జీదారులకు కారణాలు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. అలాగే స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలను ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ కూలి ఒకరు మృతి

- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు



**మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):** గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని వి కన్వెన్షన్ ప్రహరీ గోడ కూలిపోవడంతో ఒకరు మృతి చెందగా, మరో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోడ బలహీనపడింది. అర్ధరాత్రి సమయంలో కార్మికులు నిద్రిస్తున్న సమయంలో గోడ కూలిపోవడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో అపర్ణ రెడీమిక్స్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఆరుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నవీన ఆదర్శలో హిందీ దివస్



**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 15):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమవారం హిందీ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ హిందీ దినోత్సవ నేపథ్యం, భాషా ప్రాముఖ్యత, గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. భారతదేశ ఔనత్యానికి ప్రతీకగా నిలిచే భిన్నత్వంలో ఏకత్వానికి జాతీయ భాష హిందీ ఎంతో దోహదపడుతుందన్నారు. హిందీ ఉపాధ్యాయులు విద్యార్థులకు హిందీలో సందేశాలు ఇచ్చారు. విద్యార్థులకు చిత్రలేఖనం, పద్య పఠన, పాటల పోటీలు నిర్వహించారు. నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు తెలియజేయాలి : పటోళ్ల కార్తీక్ రెడ్డి

★ఓఆర్ఆర్ నుండి శంషాబాద్ వరకు మెట్రో పనులను నిలిపివేసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు తీరని అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15)రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్ర నగర్ నియోజకవర్గ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.సోమవారం నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ గండిపేట్ చెరువులోకి కాళేశ్వరం నీళ్లను తరలించడానికి 1200 కోట్లతో ప్రాజెక్టును చేపడితే దాన్ని కాంగ్రెస్ పార్టీ 7360 కోట్ల వ్యయాన్ని పెంచి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. అసలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బిఆర్ఎస్ లో,ఉన్నారా లేక కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా అని పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు స్పష్టం చేయాలన్నారు.పార్టీ మారడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం నికి జరిగిన లాభం ఏంటి అని ప్రశ్నించారు. సొంత ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే ఎమ్మెల్యే పార్టీ ని మారాడని ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీ రాజేంద్ర నియోజకవర్గం ప్రజల ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రయాణాలు సులువుగా కొనసాగించడానికి. గతంలో మెట్రో రైల్వే ప్రాజెక్టును ఓ ఆర్ ఆర్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేపట్టాలని పనులను ప్రారంభిస్తే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెట్రో ఆ పనులను ఎందుకు ఆపివేసింది అన్నారు. ఈ పనులను ఎయిర్పోర్ట్ నుండి ఫోర్త్ సిటీకి తరలించి ఇక్కడిప్రజలకు మోసం చేశారన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో దూరదృష్టితో చేసిన అన్ని అభివృద్ధి పనులు ఆపేస్తూ ప్రజలకు తీరని నష్టం కలిగిస్తున్నారని మండిపడ్డారు.మూసి నదిపై కార్పోరేట్ సంస్థలు నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు ముఖ్యమంత్రికి హైడ్రా అధికారులకు కపించటనీ లేదా? కేవలం పేదలు నిర్మించుకున్న ఇండ్లను మాత్రం హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలాపై ఉన్న ప్రకాష్ గౌడ్ ఇల్లును కూల్చే దమ్ము హైడ్రా కి ఉందా అని ప్రశ్నించారు.?కాంగ్రెస్ పార్టీ పెద్దలను దోచుకుంటూ. పేదల కడుపు కొడుతుందన్నారు.జంట జలాశయాలలోకి గోదావరి నీళ్ళు తీసుకురావటానికి అవసరానికి మించి ప్రజా ధనం వృథం చేస్తున్నారు.మూసి నదికి ఎం ఎఫ్ ఎల్ నిర్ధారణ కొరకు పొడువు, అడ్డం ఎంత అని సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడిగితే అధికారులు ఇంతవరకు స్పందించలేదన్నారు. మూసీ నది ఎం ఎఫ్ ఎల్ నిర్ధారించకుండా బఫర్ జోన్ లో పేదల ఇండ్లు ఉన్నాయని ఎలా చెబుతున్నారన్నారు.మూసి నదిపై అక్రమ కట్టడాలలో ఎమ్మెల్యే ముఖ్యమంత్రి వాటా ఎంతా అని అడిగారు. ప్రకాష్ గౌడ్ పార్టీ మారడం వలన రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు తీరని నష్టం జరిగిందని. తప్పుడు సమాచారం ఇస్తూ బై ఎలక్షన్స్ తప్పించుకున్న. రాబోవు ఎన్నికల్లో ప్రకాష్ గౌడ్ కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,నిజాముద్దీన్, వర్ధ చారి, మల్లేష్ ,చిరంజీవి, ఉదయ్, గణేష్ ముదిరాజ్, విష్ణు, మహేష్ ,ఆనందన్న, లక్ష్మన్న, మహేష్, నరసింహ, ప్రియదర్శిని, జయమ్మ ,గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, మహిపాల్, ప్రసాద్ ,దాస్, రాకేష్ ,విష్ణువర్ధన్, వడ్డాలపల్లి శ్రీకాంత్ రెడ్డి, సాయి , తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అంటేనే నమ్మకం.. ఇలా ఉంటే ఎలా ..!



- అండర్ పాస్‌ల నిర్మాణాల్లో నాణ్యతా లోపం
- కాంట్రాక్టర్లపై అధికారుల పర్యవేక్షణ కరువు
- టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 15): ప్రజల్లో రైల్వే శాఖ అంటేనే ప్రగాఢమైన నమ్మకం ఉంటుందని, ఆ శాఖకు చెందిన పనుల్లో నాణ్యత చెక్కు చెదరదనే బావన ఉంటుందని, కానీ కొందరు అధికారులు, కాంట్రాక్టర్ల తీరు కారణంగా ఆ శాఖపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుందని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం ఉమ్మడి బూర్గుల గ్రామ శివారులోని రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అండర్ పాస్ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించకుండా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించి మద్యలోనే పనులు నిలిపివేసినట్లు గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే స్వయంగా రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. రైల్వే అండర్‌పాస్ నిర్మాణం పూర్తి కాకముందే పగుళ్లు రావడం, ప్రణాళికా లేకుండా నిర్మాణ పనులు చేపట్టడంతో వరద నీరు నిండి గ్రామస్థులకు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఈ విషయాన్ని గ్రామస్థులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఉన్నతాధికారులకు ఫోన్‌లో పనుల గురించి ఆరాతీశారు. ఈ విషయమై సదరు అధికారికి పూర్తి సమాచారం తెలియదని సమాదానమివ్వడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పనులంటే తాత్కాలికంగా చేసే పనులు కావని, భావి తరాల వారికి కూడా ఉపయోగ పడేవిగా ఉండేవన్నారు. ఇలా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, కాంట్రాక్టర్ల పనితీరు వంటివి రైల్వే శాఖకు మచ్చతెచ్చే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో సెంట్రల్ విజిలెన్స్ అధికారులతో పాటు, రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మూడేళ్ల ముందు ప్రారంబమైన అండర్‌పాస్ నిర్మాణం నేటికి పూర్తికాకుండా అసంపూర్తిగా వదిలేసి వెల్లిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టర్ పనితీరు కారణంగా స్థానికంగా కాశిరెడ్డిగూడ, బూర్గుల, చింతగూడ, మధురాపూర్, చిల్కమర్రి వంటి పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అండర్ పాస్ నిర్మాణ పనులను పూర్తి అయ్యే విదంగా రైల్వే శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి డిపి సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దిన కార్యక్రమాలను విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 15): తెలంగాణ విమోచన దిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి,మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డిలు పిలుపు నిచ్చారు.సోమవారం కందుకూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సేవా పక్వాడా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రేపు ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదినం పురస్కరించుకుని ఎనిమిది సేవా కార్యక్రమాలను గ్రామాలలో నిర్వహించాలని,రక్తధాన శిభిరాలు నిర్వహించాలని సూచించారు. నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చ నాయకులు పల్లె కృష్ణగౌడ్,జిల్లా నాయకులు సాధ మల్లారెడ్డి,జిట్టా రాజేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, పున్నం భిక్షపతి, నల్లబోలు నర్సింహరెడ్డి,ఎగ్గిడి సత్తయ్య,అచ్చెన పాండు, కొంతం జంగారెడ్డి, గంగుల కృష్ణారెడ్డి,బక్క మల్లేష్,గౌర ప్రభాకర్,చికల రఘునందన్,అచ్చన సురేష్,రవీందర్ గౌడ్,కళ్లెం సుధాకర్‌రెడ్డి,నర్సింహ,నరేందర్ గౌడ్,కృష్ణగౌడ్,దయాకర్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): కొత్తూర్ రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం 12-30గంటల సమయంలో రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు తిమ్మాపూర్ స్టేషన్ మాస్టర్ బి. వినీత్ కుమార్ తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాల మధ్య వుంటుందని, ఒంటిపై తెల్ల బనియన్, డ్రాయర్‌తో పాటు తెల్లని గడ్డం కలిగి వున్నట్లు స్టేషన్ మాస్టర్ తెలిపారు. ఈ మేరకు గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందడంపై మహబూబ్‌నగర్ రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో రైల్వే ఎస్.ఐ ఘటనా స్థలానికి చేరుకొని గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ మాస్టర్ వినిత్‌కుమార్ వివరించారు. మృతుడి ఆచూకి తెలిసినవారు 8712658597 లేదా 9848090426 నంబర్లకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15) : మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన నూకం జంగయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. అతడితో పాటు చదువుకున్న పదో తరగతి 1999 బ్యాచ్ స్నేహితులు రూ. 72వేలు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జంగయ్యతో ఉన్నటువంటి జ్ఞాపకాలను స్మరించుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న వయస్సులో మిత్రుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. తమ క్లాస్‌మేట్ మిత్రులలో ఎవరికి ఏ ఆపద వచ్చినా కూడా తమ వంతు సహాయంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ.. ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. ఆర్థిక సాయాన్ని అందించిన తోటి మిత్రులను గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో నూతనగంటి శేఖర్, జెనిగే పాండు యాదవ్, నూకం బాల్‌రాజ్, పగడాల శ్రీశైలం, జక్కుల యాదగిరి, పూజారి జంగయ్య, మొగులయ్య, ఎండీ షకీలు, జగదీష్, గ్యార పాండు, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ హాస్టల్ కన్వీనర్‌గా జ్యోతి ప్రసాద్



కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 15): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ విభాగ్ హాస్టల్ కన్వీనర్‌గా కందుకూరు మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన దంతోజు జ్యోతి ప్రసాద్ ఎన్నికైనారు. సోమవారం జ్యోతి ప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలుపుతూ..విభాగ్ అభ్యాస వర్గలు ఈ నెల 13,14 వ తేదీలలో షాద్‌నగర్ పట్టణం ఠాగూరు ఆడిటోరియం నిర్వహించన సమావేశంలో విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాష్ ప్రకటించారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ...విద్యార్థులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలపై ముందుడి తనవంతుగా పోరాడుతానని, విద్యార్థులను సేవా కార్యక్రమాలలో పాల్గొనే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కిక్ బాక్సింగ్‌లో మెరిసిన సిద్దగౌని హనిప్రియ

జిల్లా స్థాయి పోటీలలో బంగారు పతకం




కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15): కందుకూరు మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన హనీప్రియ కిక్ బాక్సింగ్‌లో సత్తా చాటింది. వరంగల్‌లో నిర్వహించిన అస్మిత కిక్ బాక్సింగ్‌లో సత్తాచాటి బంగారు పతకంతో మెరిసింది.ఈ సందర్భంగా మోడల్ స్కూల్‌లో 9 వ తరగతి చదువుతున్న హనీప్రియను ప్రిన్సిపల్ విష్ణుప్రియ,ఉపాధ్యాయులు అభినందించారు. కోచ్ గాదేమల్లేష్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది అంచెలంచెలుగా ఎదిగి రాణిస్తుండడంతో కోచ్ హర్షం వ్యక్తం చేశారు.

# పెంచిన పెన్షన్ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):**
దివ్యాంగులకు, వృద్దులకు పెంచిన పెన్షన్‌ను వెంటనే అమలు చేసేలా చూడాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుల్కచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు దివ్యాంగులు, వృద్ధులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులకు రూ. 4వేల నుంచి రూ. 6వేలు వెంటనే పెంచాలన్నారు. అ లాగే వృద్ధులు, స్త్రీలు వితంతువులు, ఒంటరి మహిళలు మొదలైన వారికి పెన్షన్లు రూ. 4వేలకు పెంచాలన్నారు. అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీ ఒక్కరికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, వితంతు మహిళల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు


డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు దూల కాడి మొగులయ్య, ఎంఎస్ఎఫ్ నాయకులు శివాజీ, సీనియర్ నాయకులు వెంకటయ్య, నాగని బిచ్చయ్య, గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేకుల యాదయ్య, ఎల్లయ్య, మేకుల భీంసేన్, పుల్లయ్య, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు రూ.6 వేల వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు పెన్షన్ హామీ ఏమైంది..

- పింఛన్లు పెంచాలని తహసీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించి తహసీల్దార్ వినతి పత్రం ఇచ్చరు
- ఎమ్మార్పీఎస్ యాలాల్ మండల అధ్యక్షుడు మెట్లి సూర్యప్రకాష్

**యాలాల, మేజర్ న్యూస్(సెప్టెంబర్15):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ 6 వేలు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు 4 వేలు.కండరాల క్షీణిత గలవారికి 15 వేలు పెన్షన్ పెంచాలని... కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి..పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు.సోమవారం ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6 వేలకి చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4 వేలకి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ వెంకటస్వామికి వినతి పత్రం అందించారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెన్నూర్ మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న,మెట్లీ.కృష్ణ,మలిగేరి.నర్సింలు శ్రావణ్ కుమార్,నరేందర్,నరేష్


శాంతు,మల్లేశం,పకీరప్ప నర్సింలు,శాంతమ్మ,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

- పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు
- దోమ తహశీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ధర్నా



**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15):** సోమవారం ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేలకి, చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దోమ మండల తాహశీల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం పెన్షన్లు పెంచడంలో నిర్లక్ష్యం వాయిస్తే, ప్రభుత్వంపై పోరాటం ఉదృతం చేస్తున్నామని అన్నారు.అనంతరం నాయబ్ తాహశీల్దార్ నర్సింలుకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దోమ మండల అధ్యక్షుడు ఆర్,బందయ్య మాదిగ, ఉప అధ్యక్షుడు బొంపల్లి వెంకటేష్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి సుక్కయ్య, కె,ఆంజనేయులు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ,దోమ మండల కోశాధికారి లక్ష్మణ్ మాదిగ, మహేష్ మాదిగ, పాలేపల్లి శేఖర్,మాదిగ టి. శ్రీనివాస్ మాదిగ, పాలేపల్లి దస్తయ్య మాదిగ, అధ్యక్షుడు, కె, రాజు, వి ఏచ్ పి యస్ మండల ప్రధాన కార్యదర్శి, చేయూత పెన్షన్ దారుల రాములమ్మ, శారదమ్మ ఎల్లప్ప బాలప్ప, వెంకటప్ప, అనంతయ్య, దేవప్ప, యదప్ప, ఒంటరి మహిళలు నిర్మల,లలిత, అమృతమ్మ, లక్ష్మీ, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి...

- డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):**
ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బిందెంగడ్డ తండాలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి నూతన కమిటీ ఏర్పాటు చేసి ఎండోమెంట్ నిధుల కొరకై తీర్మానం చేసి పంపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, స్థానిక నాయకులు శంకర్ నాయక్, వెంకట్రాములు, శ్రీను నాయక్, రవి, మోతిలాల్, బాసు నాయక్,


హనుమంత తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా సరఫరా కాని

# మిషన్ భగీరథ నీరు

- మిషన్ భగీరథపై అధికారుల పర్యవేక్షణ కరువు
- ప్రజలు నీటి కోసం రోడ్డెక్కుతేనే స్పందిస్తున్న అధికారులు
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి

యాలాల మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 15)
మండలంలో గతవారం రోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని,అధికారులు పైనుంచి నీరు రావట్లేదని చెబుతున్నారని.దీనివల్ల ప్రజలు,ముఖ్యంగా మహిళలు తీవ్ర మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు.యాలాల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... యాలాల కేంద్రంలో పలు గ్రామలలో మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఎదుర్కొంటున్నారు గతంలో మరమ్మతులు ఒకట్రెండు రోజుల్లో పూర్తయ్యేవని, కానీ ఇప్పుడు వారం రోజులుగా నీరు రాకపోవడం శోచనీయమని అన్నారు. పాలకపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఈ సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని,నాయకులు తమ రాజకీయాల్లో నిమగ్నమై ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని ప్రజలకు నీళ్లు అందించాలని గతంలో బీఆర్ఎస్ పార్టీ అన్ని పనులను పూర్తి చేసి ఏడు సంవత్సరాలు నిరంతరం తాగునీరందించిందని గుర్తు చేశారు. కొడంగల్‌కు వెళ్లే కాగ్నా నది నీటి పైప్‌లైన్ మార్గంలోని లక్ష్మి నారాయణపూర్, చెన్నారం, అక్కంపల్లి, పగిడిపల్లి, గిరిజపూర్, తిమ్మాయి పల్లి తొమ్మిది గ్రామాలకు కూడా నీరందించాలని విజ్ఞప్తి చేశారు.



# ఉపాద్యాయా వృత్తి సంఘంలో ఎంతో గౌరవమైనది

తహాశిల్దార్ పురుశొత్తం, ఎంఇఓ కే అంజిలయ్య



**మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్15):**
ఉపాద్యాయులనే వారు ఇక్కడే ఉంటారు కాని ఎందరో మాహానుభావులను తయారూ చెపసి ఎక్కడికో పంపిస్తారనీ ఉద్యోగాలు చేయడం వేరు ఉపాద్యా ఉద్యోగం చేడం వేరనీ తమ ఆవభావాలను బయట ఎప్పటికప్పుడు బయట పెడుతూ నిత్యవిద్యార్థిగా ఎదుగూతూ మరో వైపు విద్యార్థులకు రోజు కొత్త విద్యను అందిస్తూ సంఘంలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్న వారు ఉపాద్యాయులనీ మర్పల్లి మండల తహాశిల్దార్ పురుశొత్తం,ఎంఇఓ కే.అంజిలయ్యలు అన్నారు.మర్పల్లి మండల కేంద్రంలో సోమవారం ఉన్నత పాఠశాలలో ఉపాద్యాదినోత్సవాన్ని నిర్వయించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్తులకు తల్లి,దండ్రులు జీవితానిఇస్తే ఉపాద్యాయుడు వారికి జీవితాన్నిస్తాడనీ,వారన్నారు.సంంలో ఉపాద్యా వృత్తి ఎంతో గౌరవప్రదమైనదనీ విద్యెంత దారపోస్తే అంతపెరుగుతుంతనీ ఉపాద్యాయులు తమ విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకురావడానికి కృషిచేయాలనీ వారు తెలిపారు. ఉపాద్యాయులు సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వయించాలనీ ఎవ్వరినుండో మనము చెడ్డ పేరు తెచ్చుకొవద్దనీ వారు సూచించారు. ఈకార్యక్రమంలో వివధపాఠశాలల ఉపాద్యాయులు పాల్గోన్నారు.అనంతరం ఉత్తమ ఉపాద్యాయులకుసన్మాన కార్యక్రమాన్ని నిర్వయించారు. ఈకార్యక్రమంలో వివధ పాటశాలల ఉపాద్యాయులు అధికారులు పాల్గోన్నారు.



# పెన్షన్ పెంచేంతవరకు ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధమే

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు తుడుం కిరణ్ కుమార్ మాదిగ**




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): ఇచ్చిన మాటకు కట్టుబడి లేక, పెన్షన్ దారులను మోసగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణను పరిపాలించే అర్హత లేదని, ఇచ్చిన హామీని అమలు చేయడం చేతకాకపోతే రాజీనామా చేయాలని, కాళ్లులేనొళ్ల, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ పైసలను ఎగగొట్టిన రేవంత్ సర్కార్ పెన్షన్ దారులను ఓట్లేసే యంత్రాలుగా చూస్తు, కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారుల డబ్బులతో భూస్వాములను, అందాల భామలను, రాజకీయ నాయకులను, పెట్టుబడి దారులను పెంచి పోసిస్తుందని తలకొండపల్లి మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తుడుం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం మండల తహసీల్ధార్ కార్యాలయం వద్ద ధర్న నిర్వహించారు. వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 2016 నుండి 4000 వరకు, కండరాల క్షీనత రోగులకు, ఇతర తీవ్రమైన రోగులకు 15000 కి పెంచాలని డిమాండ్ చేస్తూ తలకొండపల్లి మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి తహసీల్ధార్ రమేష్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాఅధ్యక్షులు తుడుం కిరణ్ కుమార్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలుపరిచిన విధంగా తెలంగాణ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పెన్షన్ పెంచుతామని గద్దెనెక్కి 21 నెలలు గడుస్తున్న పెంచుతామన్న పెన్షన్, పెంచకుండా నమ్మకద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెన్షన్ దారుల శక్తి ఏంటో చూపించేందుకు ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధం కావాలని, పోరాటం ద్వారానే పాలకుల మెడలు వంచి పెన్షన్ సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణ మాదిగ వివెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు, రాంచందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కిరణ్ పూలె మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి, శ్రీకాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికారప్రతినిధి, గ్రామ అధ్యక్షులు గోపాల్ మాదిగ, కిషోర్ మాదిగ, నరేష్ మాదిగ, వృద్ధులు, వికలాంగులు, చేయూత ఫించన్‌దారులు తదితరులు పాల్గోన్నారు.

# పెన్షన్లు పెంచకుంటే ప్రభుత్వంపై పోరాటం చేస్తాం





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15) ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీత కార్మికుల పెన్షన్లు పెంచకుంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం మాదిగ, ప్రధాన కార్యదర్శి మంద రాకేష్ మాదిగ ,ఉపాధ్యక్షులు శ్రీరామ్ మాదిగ లు హెచ్చరించారు. సోమవారం ఆమనగల్లు లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పెన్షన్లు పెంచాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న వికలాంగులకు 6000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీతా కార్మికులకు నెలకు 4000 పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చి నేటికీ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటివరకు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరాలకు కొద్ది పెండింగ్ లో ఉన్నవారికి పెన్షన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల లోపు పెన్షన్ పెంచకపోతే పెన్షన్ దారుల సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపి స్తామని వారు పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబును చూసి సీఎం రేవంత్ రెడ్డి నేర్చుకోవాలని గుర్తు చేశారు. అనంతరం డిటి కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్ మాదిగ, నాయకులు వగ్గు రాజు, వగ్గు మల్లేష్, వృద్దులు, వితంతువులు, వికలాంగులు, గీతా కార్మికులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి సంపూర్ణ సహకారం

**– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): కంఠమహేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కంఠమహేశ్వర స్వామి ఆలయంకు ప్రహరీ, సిసి రోడ్డు నిర్మాణానికి తొందరలోనే నిధులు మంజూరుచేస్తానని,ఆలయం వద్ద జిఎల్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణానికి అవసరమైన నిధుల కొరకు ప్రతిపాధనలు సిద్ధం చేయాలని మిషన్ భగీరథ ఏఈఈ శ్రీనివాస్‌కు ఆయన సూచించారు. మాడ్గుల మండలం అవురుపల్లి, నల్లవారిపల్లి గ్రామాల శివారులో నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వరస్వామి ఆలయం వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన బోర్‌మోటార్‌ను ఆలయకమిటి చైర్మన్ బాలమోని రవికుమార్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, గౌడసంఘం నాయకులు, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన కలిగివుండాలని, సమాజంలో శాంతిని పెంచేందుకు దైవ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండు గౌడ్, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు కొప్పుల జగన్‌గౌడ్, బాలమోని వెంకటయ్యగౌడ్, జక్కాల్‌రెడ్డి, ఏఎమ్‌సి డైరెక్టర్లు జెల్ల రమేష్‌గౌడ్, పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి , రెడ్డిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల గౌడసంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గజ్జె కృష్ణయ్యగౌడ్, అవురుపల్లి మాజీ సర్పంచ్‌లు గౌని నారాయణగౌడ్, బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, మాజీ ఎంపిటిసి గౌని లాలయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు గజ్జె సత్యం గౌడ్, గౌని నిరంజన్ గౌడ్, అల్వాల వెంకటయ్య గౌడ్, బాల మోని కృష్ణయ్య గౌడ్, కేశమోని శ్రీనివాస్‌గౌడ్, బాలమోని మల్లేష్‌గౌడ్, గౌని చిన్న నర్సింహ్మాగౌడ్, మారుపాకుల వెంకటనారాయణ గౌడ్, మారుపాకుల వెంకటయ్య గౌడ్, బాలమోని కాటంరాజు గౌడు, బాలమోని వెంకటయ్య గౌడ్, బాలమోని గణేష్ గౌడ్, గౌని శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఏటిసి క్యాంపులో గిరిజన గురుకుల విద్యార్థినులు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 15): కేంద్రీయ వార్షిక శిక్షణ కేంద్ర క్యాంపులో షాద్‌నగర్ గిరిజన గురుకుల డిగ్రీ, పీజి మహిళా కళాశాలకు చెందిన 29 మంది క్యాడెట్లు పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె తెలిపారు. సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో 7వ తెలంగాణ మహిళా ఎన్‌సిసి బెటాలియన్ సమక్షంలో నిర్వహిస్తున్న క్యాంపులో క్యాడెట్లు ట్రైనింగ్‌తో పాటు డ్రిల్, యోగా, కల్చరల్ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. ఇందులో బాగంగా మెహదీపట్నంలోని 20 వ బీహార్ బెటాలియన్ గ్యారిసన్ మిలటరీ ట్రైనింగ్ సెంటర్‌లో సుమారు 600 మంది ఎన్‌సిసి క్యాడెట్లు వివిద బెటాలియన్‌ల నుండి పాల్గొంటున్నట్లు తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ దళం ఫైర్‌ఫైట్ గురించి వివరించారు. ఈ శిక్షణలో సమయస్ఫూర్తితో పాటు ప్రమాదాలు, ప్రమాదాల నివారణ, నిబంధనల గురించి వివరించారు. అ సందర్బంగా ఎన్‌సిసి కేర్ టే కర్ అధికారి విజయ మాట్లాడుతే దేశ రక్షణలో సైనిక దళం, దేశ అంతర్గత రక్షణలో విపత్తు నిర్వహణ విబాగంతో పాటుగా పోలీసు సేవలు ప్రశంసనీయమన్నారు. ఎన్‌సిసి క్యాడెట్లు డిసాస్టర్ మేనేజ్‌మెంట్‌లో ఉద్యోగాలు పొందేందుకు కావలసిన శిక్షణను పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె తెలిపారు.

# కుక్కలకు రేబిస్ టీకాలు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):కుక్కలకు రేబిస్ సోకకుండా టీకాలు వేయించాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ సూచించారు. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో బ్లూ క్రాస్ సంస్థ, డాక్టర్ కుమారి ఆధ్వర్యంలో రేబిస్ నివారణకు వీధి, పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, స్థానిక మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. కుక్కలకు టీకాలు వేయించడం ద్వారా రేబిస్ వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. కుక్కలకు రేబిస్ టీకాలు వేయడం ద్వారా కుక్క ఆరోగ్యంగా ఉండడంతో పాటు, ప్రజల ఆరోగ్యానికి రక్షణ కలుగుతుందన్నారు. ప్రస్తుత తరుణంలో వీధి కుక్కల దాడి ఎక్కువగా ఉన్నందున రేబిస్ వ్యాధి ప్రబలకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. శ్రీరామ కాలనీలో మొత్తం 296 కుక్కలకు రేబిస్ టీకాలు వేయించడం జరిగిందని, అందులో 43 పెంపుడు కుక్కలకు, 253 వీధి కుక్కలకు బ్లూ క్రాస్ సంస్థ ద్వారా టీకాలు వేయించమన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ మొయినుద్దీన్, పర్యావరణ శాఖ అధికారి ఎం శ్రీనివాస్, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, బ్లూ క్రాస్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరేందర్‌గౌడ్‌ను కలిసిన కేశంపేట బీజేపీ నాయకులు



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తూళ్ల వీరేందర్‌గౌడ్‌ను కేశంపేట మండలానికి చెందిన బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్బంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులకు సూచించారు. వీరేందర్‌గౌడ్‌ను కలిసిన వారిలో మండల మాజీ వైస్ ఎంపిపి పసుల నర్సింహ్మాయాదవ్, జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, జిల్లా సాంస్కృతిక శాఖ కోకన్వీనర్ కర్రెడ్ల నరేందర్‌రెడ్డిలు ఉన్నారు.

# కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా

# అండర్ డ్రైనేజీ పనులు

**కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్న అధికారులపై విమర్శలు**

**మేడ్చల్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 15):** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అండర్ డ్రైనేజీ పనులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే కొనసాగుతున్నాయి. కొంతమంది కాంట్రాక్టర్లకే టెండర్లు అప్పగించడం తో వాళ్ళే ఆడిపాడుతున్నట్లుగా వ్యవహారం మారిందని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.



డస్ట్‌తో నాసి రకం పనులు..

పట్టణంలో జరుగుతున్న పనులు "పైన పటారం – లోన లొటారం" అన్నట్లు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. 11వ వార్డులో డ్రైనేజీల నిర్మాణం పైకి సిమెంట్‌తో అందంగా కనిపిస్తున్నా, నాణ్యత లేక మూడు రోజుల వ్యవధిలోనే డొల్లతనం బయటపడిందని స్థానికులు తెలిపారు.

సుమారు రూ.30 లక్షల నిధులు వెచ్చించి డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టినా, నాసిరకం పనులతో నిధులు మట్టిలో పోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి కారణం ఏఈ సురేందర్ నాయక్ పర్యవేక్షణ లోపమేనని, కాంట్రాక్టర్ల నాణ్యతలేని పనులకు ఆయన వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఓ వైపు కొత్తగా నిర్మాణాలు సాగుతుండగా, ఇప్పటికే పూర్తయిన పనుల్లోనూ నాణ్యత లోపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డు ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.

స్థానికుల మాటల్లో – పట్టణంలోని కొంతమంది గుత్తేదార్లు నాసిరకం పనులు చేస్తూ నిధులను సొంత గూటికి మళ్లిస్తున్నారని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదార్లదే రాజ్యమైందని ఆరోపిస్తున్నారు.



నాసిరకం పనుల కారణంగా పనులు పూర్తి కాకముందే పెచ్చు ఊడుతున్న వైనం..



# పెంక్షన్‌లు పెంచే వరకు పోరాటం ఆగదు...

**– పెద్దేముల్ మండల ఇన్‌చార్జీ నర్సిములు మాదిగ**



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంక్షన్లు పెంచే వరకు పోరాటం ఆగదని పెద్దేముల్ మండల ఇన్‌చార్జీ నర్సిములు మాదిగ అన్నారు.సోమవారం పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయుత పెంక్షన్ దారుల పోరాట సమితి అధ్వర్యంలో మహ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వికలాంగులకు రూ.6వేలు, పెంక్షన్ దారులకు రూ.4వేలు పెంచే వరకు తమ పోరాటం సాగుతుందని పలువురు డిమాండ్ చేశారు. అనంతరం పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నర్సిములు మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , సీఎం రేవంతురెడ్డి ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం పెంక్షన్లను వెంటనే అమలు చేయాలని డిమాం డ్ చేశారు.వికలాంగులకు రూ.6వేలు, పెంక్షన్ దారులకు రూ.4వేలు పెంచే వరకు తమ పోరాటం సాగుతుందన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమా శంకర్ మాదిగతో పాటు సుందర్ మాదిగ, బాల్‌రామ్ మాదిగ, చందు మాదిగ, రవి మాదిగ, మల్లెశం, శ్యామలమ్మ, బీమ్మమ్మ, ఎల్లమ్మ, సంగీత, మైసమ్మ, నమ్మ ప్ప, సురప్ప, అనంతప్ప,సంగప్పతో పాటు తదితరులు పాల్గొన్నారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతానని తహసీల్దార్ తెలియచేశారు.

# అర్కల్ గూడలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల విమర్శలు**



**మేడ్చల్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 15):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్కల్ గూడలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు మున్సిపల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హెచ్ఎండీఏ, మున్సిపాలిటీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సంజన చూసి చూడనట్టు వ్యవహరించడంతోనే అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆమె గుండ్లపోచంపల్లి తో పాటు గడ్డపోతారం, దుండిగల్ మున్సిపాలిటీల్లోనూ టౌన్ ప్లానింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దీంతో వారంలో రెండు, మూడు రోజులు మాత్రమే మున్సిపాలిటీలో హాజరవడం వల్ల పర్యవేక్షణ లోపించి అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని స్థానికులు అంటున్నారు.

కిందిస్థాయి సిబ్బంది తూతూ మంత్రంగానే పర్యవేక్షణ జరుపుతున్నారని, దీంతో మున్సిపాలిటీ, హెచ్ఎండీఏలకు కోట్ల రూపాయల ఆదాయ నష్టం జరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే కేవలం నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారే కానీ కఠిన చర్యలు మాత్రం తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు అప్రమత్తమై అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో హిందీ భాషా దినోత్సవ వేడుకలు

● విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి





**మేడ్చల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):** మేడ్చల్ శ్రీ చైతన్య పాఠశాలలో హిందీ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 14న జరుపుకునే జాతీయ హిందీ దినోత్సవాన్ని ఈసారి కూడా ఎంతో ఉత్సాహంగా జరిపారు. 1949లో భారత రాజ్యాంగ సభ హిందీని అధికార భాషగా స్వీకరించిన రోజును గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కో–ఆర్డినేటర్లు రవి, సోమేశ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. దేశంలోని ఎక్కడికైనా వెళ్లినా హిందీ భాష ద్వారా సంభాషణ సులభమవుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ భాషను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు నృత్యం, గేయం, పద్యపఠనం వంటి సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. దీంతో వేడుకలు మరింత వైభవంగా సాగాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పీఠాధిపతి, పాఠశాల ఇన్‌చార్జి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 22వేల 691 మెట్రిక్ టన్నుల యూరియ పంపిణి

● నానో యూరియ ప్రతి ఒక్కరు వాడుకోవాలి

● జిల్లా వ్యవసాయాధికారి రాజరత్నం



పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం ముందు నానో యూరియ పై అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారి రాజరత్నం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15):** వికారాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 22 వేల 691 మెట్రిక్ టన్నుల యూరియ పంపిణి చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి రాజరత్నం అన్నారు. సోమవారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంను తనికి చేశారు. ఇప్పటి వరకు పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఏక లవ్య పౌండేషన్‌ల ద్వారా ఎంత యూరియ రైతులకు పంపిణి చేయడం జరిగిందని పెద్దేముల్ రైతు పెద్దేముల్ ఏఈ ప్రవీన్ ప్రీతమ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు వికారాబాద్ జిల్లాలో 22 వేల 691 మెట్రిక్ టన్నుల యూరియ పంపిణి చేయడం జరిగిందని, మరో 120 మెట్రిక్ టన్నుల యూరియ రాబోతుందన్నారు.

నానో యూరియ ఉపయోగించి తక్కువ వ్యయంతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని జిల్లా అధికారి రైతులకు సూచించారు.నానో యూరియ పై రైతులకు అవగాహన చేపట్టారు. నానో యూరియ ప్రయోజనాలను వివరించారు.నానో యూరియ వాడకం వల్ల వాయుకాలుష్యం, నీటి కాలుష్యం తగ్గించ బడుతుందని చెప్పారు.కాగ పలువురు రైతులు మాట్లాడుతూ కనీసం ఎకరాకు ఒక్క సంచి యూరియ దొరకడం లేదని, యూరియ సమస్యను వెంటనే తీర్చాలని పలు గ్రామాల రైతులు కోరారు.వారితో పాటు పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం మేనేజర్ మురళీగౌడ్, సిబ్బంది పెంటప్పతో పాటు పలుఅఉ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**- మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల కు అవార్డుల ప్రదానం**

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:15): రంగా రెడ్డి జిల్లాలోని జిల్లేడు- చౌదరి గూడెం మండల ము లోని చౌదరి గూడెం లో ఈ రోజు మధ్యాహ్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం స్థానిక ఎం ఈ ఓ. కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఎం. ఈ. ఓ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మన చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల ఉపాధ్యాయుల లో కొంత మంది ఉపాధ్యాయుల కు అవార్డుల ప్రదానం చేశామని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇదే మండలం నుండి 4 గురు ఉత్తమ ఉపాధ్యాయులు గాజిల్లాస్థాయిలో 11 మంది ఉపాధ్యాయు లు నియోజక వర్గ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకున్నారు అని ఆయన అన్నారు. మండల పరిధిలోని ఉపాధ్యాయులు 14 మంది కి గాను ఉత్తమ అవార్డులు అందుకున్నారు అని ఆయన అన్నారు. అవార్డులు అందుకున్నా వారు జిల్లా స్థాయిలో ఎచ్ ఎం. కృష్ణ, వి. సరిత, పిర్జాపుర్, శివ లింగ మ్మ, చౌదరి గూడెం, నియోజక వర్గ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకున్నా అప్పల రాజు. చేగిరే డ్డి ఘనపూర్, శివాజీ. రావి ర్యల, గీతా. తుమ్మలపల్లి, స్వర్ణలత. ఇంద్రా నగర్, వకులాదేవి. ఇంద్రా నగర్, నరేందర్. చౌదరి గూడెం, రాములు. పెద్ద ఏలికిచర్ల, రేణుకా. చింతకుంట



తండా, సన్యాసి రావు. లచ్చంపెట, రవి కుమార్. ఎది ర, సతీశ్ రాజు. గోవుల బండ తండా, విఠల య్యా. గుజ్జం పల్లి, పి. మాన్య సా. ఇంద్రా నగర్,. ఈ. పార్వతమ్మ. చౌదరి గూడెం, పి. లక్ష్మణ సా. ఎది ర, అర్. రమేశ్. పెద్ద ఎలికిచర్ట, శోభ. కె జి బి వి. లాల్ పహాడ్,. ఎం. పరమేశ్వరి. వనం పల్లి, గణేశ్. వీర సముద్రం, కే. సునీత. బోయాగుడ, పవన్ కుమార్. రావి ర్యల్, టి. శోభన్. గాలి గూడ, శ్వేత. చింత కుంట తండా, వీరేశ్. వీరన్న పెట్,. జి. రంజిత్ కుమార్ గౌడ్. తుమ్మల పల్లి. తదితర ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డులు అందుకున్నారు అని ఎం ఈ ఓ. కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయు రాళ్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు



కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 15): అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం పొందిన స్నేహితుని కుటుంబానికి పూర్వవిద్యార్థులు అండగా నిలిచారు. కందుకూరు మండలం గూడూరు గ్రామానికి చెందిన అందుగుల దశరథ(40) 2002 సంవత్సరంలో కందుకూరు ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి పూర్తి చేశాడు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం పొందాడు.విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు దశరథ కుటుంబాన్ని పరామర్శించి, ఉపాధ్యాయులు అయూబ్‌తో కలిసి స్నేహితులు 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇక ముందు ఎల్లవేళలా దశరథ కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. ఈసందర్భంగా స్నేహితులు ఇచ్చిన సహాయం,మనోధైర్యం ఎప్పటికి మర్చిపోలేమని అన్నారు.కార్యక్రమంలో సరికొండ పాండు,ఎంఆర్,రమేష్, శ్రీశైలం, ఐలయ్య, చంద్రశేఖర్, ఎం. యాదగిరి,మతిన్,అంజయ్య,ప్రవీణ్‌కుమార్, నర్సింహ చారీ, పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్లు వెంటనే పెంచాలి...

**ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలన్న విహెచ్ పి ఎస్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు...**



యాచారం, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 15):ఎన్నికల ముందు వికలాంగుల పిన్షన్లు పెంచుతామని మాయ మాటలు చెప్పిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, వారు గద్దెనెక్కి 22 నెలలు గడుస్తున్నా, పెంచి ఇస్తామన్న పెన్షన్లు నేటికీ ఇవ్వడం లేదని వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు ఆరోపించారు. ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో యాచారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వి హెచ్ పి ఎస్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు వికలాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు జంగయ్య పాల్గొని మాట్లాడుతూ...వెంటనే పెన్షన్లు పెంచాలి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత,గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని చెప్పి మాయ మాటలు చెప్పి వారితో ఓట్లు వేయించుకుని, ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని నెలలు గడుస్తున్నా పెన్షన్లు పెంచకపోవడం ఏంటని ప్రశ్నించారు. నేటికి దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్నా కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడం పై ఆంతర్యం ఎంటో ప్రభుత్వామే సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి వెనుకాడమని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్లు పెంచకపోతే, పెన్షన్ దారుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్,ఎం ఆర్ పి ఎస్ మండల ఉపాధ్యక్షుడు మందలింగం, కందుకూరి కొండల్, వి హెచ్ పి ఎస్ మాల్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోశయ్య,చింతపట్ల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొండ శంకర్, అధ్యక్షుడు చెక్క రమేష్, ఎంఆర్పీఎస్ ఉపాధ్యక్షుడు జోగు మహేష్,ఎంఆర్పీఎస్ సోషల్ మీడియా పుట్టి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరకు వెళ్తూ.. రోడ్డుప్రమాదానికి గురైన రైతు దంపతులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 15): యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుండగా మాడ్గుల మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో యూరియా కొరకు ఈనెల 11న టోకెన్ తీసుకున్న మాడ్గుల మండలం పల్గుతాండకు చెందిన ఓ రైతు దంపతులు క్యూలైన్‌లో నిల్చోవాలన్న హడావుడిలో రోడ్డు ప్రమాదానికి గురై హైద్రాబాద్‌లోని తీవ్ర గాయాలకు గురైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మాడ్గుల సింగిల్‌విండోలో యూరియా బస్తా కొరకు ఈనెల 11న టోకెన్ పొందిన మండల పరిధిలోని పల్గుతాండకు చెందిన మేరావత్ గోప్యనాయక్, కోమిటి దంపతులు సోమవారం ఉదయం క్యూలైన్‌లో నిలబడాలన్న ఆతృతతో బైక్‌పై మండల కేంద్రానికి వస్తుండగా సింగిల్‌విండో సమీపంలో ప్రమాదవశాత్తు బైక్ అధుపుతప్పి కిందపడడంతో కోమిటి మోచేతి వద్ద చేయి విరుగగా గోప్యనాయక్ చేతి విరిగి హైద్రాబాద్ ఆరెంజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. యూరియా మండల రైతులకు సరిపడా సరఫరా కాకపోవడంతోనే నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన గోప్యనాయక్, కోమిటి దంపతులు ప్రమాదానికి గురైనట్లు బాధిత రైతుకుటుంబీకులు పేర్కొన్నారు. ప్రభుత్వం గోప్యనాయక్ దంపతులను ఆదుకోవాలని వారు కోరారు.

## పెన్షన్ పెంపుదల కోసం ఎమ్మార్వో కార్యాలయం ముందు మహా ధర్నా.. ఎమ్మార్పీఎస్



బాలాపూర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 15):బాలాపూర్ మండల కార్యాలయం ముందు వికలాంగులు, చేయూత పెన్షనుదారులతోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి పెన్షన్ పెంపుదల కోసం మహా ధర్నా చేపట్టారు. ఈ మహా ధర్నా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎం ఆర్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి, మండల ఇన్‌చార్జి బోర్ర రవి మాదిగ ఆధ్వర్యంలో మహాధర్నా విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ.. పెన్షన్లు పెంచకపోతే యుద్ధమే హెచ్చరిక అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు రూ 6,000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత%-%గీత కార్మికులకు రూ 4,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిందని, నేటికీ 22 నెలలు గడిచినా వాగ్దానం అమలు చేయకపోవడం దారుణమని ఎమ్మార్పీఎస్ నేతలు ప్రశ్నించారు.ఈ ధర్నాలో బాలాపూర్ దివ్యాంగుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కామాచి మహేష్, ఉపాధ్యక్షులు అల్లం రామకృష్ణ, లీగల్ అడ్వైజర్ ప్రేమ్ కుమార్, అలాగే విజయకుమార్, లింగస్వామి, చాగంటి పుల్లయ్య, కొండమీద శ్రీనివాస్, రవి, చంద్రశేఖర్, నవీన్, నరసింహ, అంజి కుమార్, కల్పనా, శీను, దుర్గ, జంగమ్మ, మూర్తి, ప్రవీణ్, సురేష్, చంద్రకళ, విజయ్ కుమార్, సురేందర్, శేఖర్, సంతోష్, భాస్కర చారి, సత్యనారాయణ, గజేందర్, బాలమణి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం




బాలాపూర్, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 15): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి ప్రారంభించారు.

ఈ ప్రారంభోత్సవంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాలనీ స్థానికులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బంది పెట్టిన డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పనులు పూర్తవగానే కాలనీలో పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులు గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు.

## వికలాంగులకు వెంటనే పెన్షన్ అమౌంట్ పెంచాలి




శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 15) : ఎమ్మార్పీఎస్మం అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తాసిల్దార్ ఆఫీస్ ముట్టడిలో భాగంగా శంషాబాద్ మండలంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు వికలాంగులు వృద్ధులు వితంతువులు ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో శంషాబాద్ మండలంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడించారు. ప్రభుత్వం పెంచుతానా పెన్షనాన్ వెంటనే పెంచాలి అన్ని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ, శంషాబాద్ టౌన్ అద్యక్షులు చిన్నగండు భాస్కర్, వీహెచ్పీఎస్ నాయకులు హన్మంత్ రెడ్డి కొండారాజు గౌడ్, రత్నం మాదిగ, ఎర్ర నిఖిల్ మాదిగ, పి జ్యోతి, చంద్రయ్య, పద్మమా, కంసామా పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చౌదరి గూడెం మండల ము లో తివ్రనిటి ఎద్దడి

**-గత 5 రోజులుగా మిషన్ భగీరథ నీళ్ళు రాక ఇక్కట్లు - ఉమ్మడి మండల ఏ. ఈ. జర దేకో**

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:15): మండలము లో నీ అన్ని గ్రామాల కు గత 5 రోజుల నుండి చుక్క నీళ్ళు రాలేదని మండల బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు అజ్మరి ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మా చౌదరి గూడెం మండల కేంద్రము లో తాగునీటి కొరత ఏర్పడింది అని ఆయన తెలిపారు. మండలం లో నీ గుజ్జం పల్లి, తుమ్మల పల్లి, ఇంద్రా నగర్, మండల పరిధిలోని అన్ని గ్రామాల లో నీటి ఎద్దడితీవ్రంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మిషన్ భగీరథ నీళ్ళు వచ్చేట్టు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.